నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
ఆదివారం | ఏప్రిల్ 28, 2024 | www.navatelangana.com

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లాలోని రాయపర్తి మండలంలో రైస్ మిల్లులను జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సంధ్యారాణి ఆకస్మికంగా శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్య కొనుగోలులో రైతులకు ఏమైన ఇబ్బందులు కలిగితే కాల్‌సెంటర్ నంబర్ 7995050785 ని సంప్రదించాలని కోరారు.ఆ నంబర్ ను అన్ని కొనుగోలు కేంద్రాల్లో ప్రదర్శించాలని సూచించారు.ఖరీఫ్ 2023-24 బాకిఉన్న రైస్‌మిల్లర్లకి తొందరగా పూర్తి చేయవల్సిందిగా ఆదేశించారు. రైతుల ఖాతాలోతొందరగా చెల్లింపులకోసం ఓపీఎంఎస్‌లో రైతుల వివరాలునమోదు చేయాలన్నారు.యాసంగి పంట 2023-24సీజన్ నందు వరిధాన్యం కొనుగోలు ప్రారంభమైనందున ఇప్పటి వరకు ప్రారంభించిన కొనుగోలు కేంద్రాలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలపేర్లు ఐకేపీ,60 ప్రారంభించబడిన సెంటర్లు, 6626.800 ఎంటీఎస్ వరి ధాన్యం కొనుగోళ్ళు,అదేవిధంగా పీఏసీఎస్ 130సెంటర్లు, 3601.960 ఎంటీఎస్, ఎఫ్ ఎ ఓ 2 సెంటర్లు,192 ఎంటీఎస్,మెప్మ 1 సెంటర్ 283.100 ఎంటీఎస్ వరిధాన్యం కొనుగోళ్ళు,మొత్తం ప్రారంభించబడిన సెంటర్లు 193, మొత్తం వరిధాన్యం కొనుగోళ్ల జరిగాయి. యాసంగి 2023-24 వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 10703.863 ఎంటీఎస్‌లను కొనుగోలు చేయడం జరిగిందని ఇప్పటికి 1931 మంది రైతులనుండి కొనుగోలు చేయడం జరిగిందని, ధాన్యం విలువ 23.57 కోట్లు, ఇప్పటి వరకు 4.56 కోట్లు జమ చేయడం జరిగిందని తెలిపారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాల దృష్ట్యాతడవకుండ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.కాంటాలు అయిన ధాన్యాన్ని తొందరగా రవాణాచేయాలని సూచించారు. ధాన్యాన్ని శుభ్రపరిచి ప్రభుత్వం సూచించిన విధంగా 17 శాతం తేమ కలిగి ఉన్నవి మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తేవాలని, దళారులను నమ్మి మోస పోవద్దని, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు మాత్రమే విక్రంచాలని కోరారు. ప్రభుత్వం మద్దతు ధర గ్రేడ్-ఏ రకానికి రూ.2203లు, కామన్ రకానికి రూ.2183లుగా నిర్ణయించిందన్నారు.

పోలింగ్ శాతం పెంచడానికి కృషి చేయండి

- వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి



నవతెలంగాణ-వరంగల్

పోలింగ్‌శాతాన్ని పెంచాడానికి మెప్మా సిబ్బంది శక్తి వంచనలేకుండా కృషి చేయాలని వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి అన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ పరిధి వరంగల్ తూర్పు నియోజకవర్గానికి సంబంధించి స్వీప్-2024 అవగాహన కార్యాక్రమంలో భాగంగా శనివారం కాకతీయ మెడికల్ కళాశాల సెమినార్ హాల్‌లో ఆర్‌పీలకు అవగహన కోసం ఏర్పాటు చేసిన కార్యాక్రమానికి బల్దియా అదనపు కమిషనర్ అనిషుర్ రశీద్ హజరై మాట్లాడారు. వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఓటర్లలో చైతన్యం తేవడానికి కళాజాతబృందాల సహకారంతో ఆటల పోటీలు, మొహంది ముగ్గులు, ప్రజల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఓటరు స్లిప్పులు అందజేసే ప్రక్రియలో భాగంగా ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించి వారిని పోలింగ్ కారాక్రమంలో భాగస్వాములను చేయాలన్నారు. ఈ కార్యాక్రమంలో జిల్లా నోడల్ అధికారి సత్యవాణి, మెప్మ పీడీ భద్రునాయక్, వరంగల్ తూర్పు నియోజకవర్గ స్వీప్‌నోడల్ అధికారి కోల రాజేష్‌కుమార్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, తహసీల్దార్ లు ఇక్బాల్, నాగేశ్వర్ రావు, టీఎంసీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజులు నీటి సరఫరా బంద్

నవతెలంగాణ-వరంగల్

ధర్మసాగర్‌లోని 60 ఎంఎల్‌డీ రిజర్వాయర్ వద్ద మిషన్ భగీరథ వారు నిర్వహణ పనులు చేస్తున్న కారణంగా వరంగల్ అండర్ రైల్వే జోన్ పరిధిలో ఏప్రిల్ 29 నుండి 30 మధ్యాహం వరకు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని ఎస్ఈ ప్రవీణ్ చంద్ర తెలిపారు. ఈ ప్రాంతం వాసులు గమనించి నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు.అండర్ రైల్వేజోన్ పరిధిలోని ప్రాంతాలైన కరీమబాద్, శివనగర్, రంగశాయిపేట, శంభు నిపేట, తిమ్మాపూర్, సింగారం,మామునూర్, బొల్లి కుంట, శాకరాశికుంట, ఎస్ఆర్ఆర్‌తోట, ఏకశిలనగర్, కాశికుంట, ఖిలా వరంగల్, ధూపకుంట, నక్కలపల్లి, వసంతపూర్, స్తంభంపల్లి, లక్ష్మీపురం, భట్టుపల్లి, కడిపికొండ, రాంపూర్, మడికొండ, దేవన్నపేట ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండదని ఆయన తెలిపారు. ఆయా ప్రాంతాల్లోని ప్రజలు సహకరించాలని కోరారు.

రైతు కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-కాశిబుగ్గ

అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు బానోతు కిషన్ కుటుంబానికి శుక్రవారం లేబర్ కాలనీలో జరిగిన జిల్లా రైతు సదస్సులో హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్ రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా సంగెం మండలం బాలనాయక్‌తండాకు చెందిన బానోతు కిషన్ 2019లో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సోమిడి శ్రీనివాస్, ఓదెల రాజయ్య, కోశాధికారి రవీందర్, నాయకులు బుచ్చిరెడ్డి, దామోదర్ రెడ్డి, హంసల్ రెడ్డి, రాజిరెడ్డి, పెరయ్య, విజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఏ బీ తండా గ్రామపంచాయతీ పరిధిలోని పరిధిలోని ఉట్టితండా, బోటికాడి తండాలో నూతనంగా ఏర్పాటు చేసిన బొడ్రాయి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం బొడ్రాయి, హనుమాన్, కనుకదుర్గమ్మ గుడిలో పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక మండల, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


చర్చిలో కడియం కావ్య ప్రత్యేక ప్రార్థనలు



నవతెలంగాణ-ధర్మసాగర్

గెలుపు కోసం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి రెవరెండ్ డాక్టర్ పాల్సన్ రాజ్ తో ప్రత్యేక ప్రార్థనలు చేయించుకున్నారు. శనివారం మండలంలోని కరుణాపురం క్రీస్తుజ్యోతి ప్రార్థన మం దిరంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలకు వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడి యం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా త్వరలో జరగనున్న పార్ల మెంట్ ఎన్నికల్లో డాక్టర్ కావ్య గొప్ప విజయం సాధించాలని పాల్సన్ రాజ్, రెవరెండ్ డాక్టర్ గోపు జయప్రకాశ్ రెడ్డిలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆశీర్వచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ శాంతికృష్ణ ఆచార్యకు ఎమ్మెల్యే అభినందన



నవతెలంగాణ-పర్వతగిరి

ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత, సహస్ర మహోత్సవ సామ్రాట్, బతుకమ్మ తల్లి గ్రంథకర్త, విశ్వ కళా విరాట్ డాక్టర్ శాంతికృష్ణ ఆచార్యను శనివారం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హనుమకొండలోని ఆయన నివాసంలో ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమెరికా పర్యటన విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చౌటపెల్లి మాజీ సర్పంచ్ వంగాల వెంకటేశ్వర్లు, వర్ధన్నపేట నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మల్లయ్య కుటుంబానికి మాజీ ఎమ్మెల్యేల పరామర్శ



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింతనెక్కొండలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మాజీ ఉపసర్పంచ్ జీడి మల్లయ్య కుమారులు వలరా జు, ప్రసాద్ కుటుంబ సభ్యులను శనివారం వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు కుడి కాల శ్రీధర్, యాలాద్రి, పిచ్చిరెడ్డి, పిల్లల రాములు, బత్తిని దేవేందర్, తొడో జు సాంబయ్య ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద పార్టీ : ఎమ్మెల్యే కడియం

- రాజ్యాంగం, రిజర్వేషన్లను మార్చేస్తమన్నరు..
- రూ.100 కోట్లుంటే బయట పెట్టండి..
- కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

బీజేపీ మతోన్మాద పార్టీ, మోదీ మూడోసారి ప్రధానైతే రాజ్యాంగం, రిజర్వేషన్లను మార్చేస్తామని కర్నాటక రాష్ట్ర అధికార ప్రతినిధి హెగ్డే ప్రకటించారని కాంగ్రెస్ నాయకులు, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గుర్తు చేశారు. శనివారం హన్మకొండలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ కుట్రలపట్ల దేశ ప్రజలు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు అప్రమత్తంగా వుండాలన్నారు. బీజేపీ పాలనలో దళితులపై, ముస్లింలపై, క్రైస్తవులపైదాడులు, మహిళలపై అత్యాచారాలు పెరిగాయన్నారు. బీజేపీ మత విద్వేషాలను ఈ ఎన్నికల్లో ప్రజలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రమాదకర ధోరణి, మత తత్వ ధోరణిని అవలంభిస్తుందన్నారు. 7 నియోజక వర్గాల అభివృద్ధి ప్రణాళికతో కావ్య వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలోని 7నియోజకవర్గాల అభివృద్ధి ప్రణాళికతో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ముందుకు వస్తుందని, భారీ మెజార్టీతో కావ్యను గెలిపించాలని కడియం శ్రీహరి ప్రజలను కోరారు. త్వరలోనే కావ్య ఈ ప్రణాళికను ప్రజల ముందుకు తెస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని, ఇప్పుడు జరుగుతున్నవి పార్లమెంటు ఎన్నికలని, కొన్ని సందర్భాల్లో ప్రాంతీయ పార్టీలు ప్రభావం చూపినా ప్రస్తుతం కాంగ్రెస్, బీజేపీల మధ్యే పోటీ ఉందన్నారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు 'కడియం' సావధానంగా సమాధానం చెప్పారు.

కాళేశ్వరం బ్యారేజ్ కూలిపోవడానికి కేసీఆర్‌దే బాధ్యత

కాళేశ్వరం మేడిగడ్డ బ్యారేజీ కూలిపోవడానికి బీఆర్ఎస్ అధినేత, నాటి సీఎం కేసీఆర్ బాధ్యత వహించాలన్నారు. బ్యారేజీకి మరమ్మతులు చేస్తే సరిపోతుందని కేసీఆర్ తేలిగ్గా కొట్టిపారేయడం రాజకీయాల కోసమే మాట్లాడినట్లు భావించాల్సి వస్తుందన్నారు. మరమ్మతులు చేస్తే సరిపోతుందనడం తెలివి తక్కువ తనమన్నారు. కేసీఆర్‌ను కుర్చీ వేసుకొని మరమ్మతులు చేయమనండి.. కుర్చీ కొట్టుకుపోతది.. ఆయన కొట్టుకుపోతడు.. మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు అంత ఈజీ కాదన్నారు.

కేసీఆర్ ప్రమేయం లేకుండానే ఫోన్ ట్యాపింగా.. ?

కేసీఆర్ ప్రమేయం లేకుండానే అధికారులు ఫోన్ ట్యాపింగ్ చేశారా ? అని కడియం శ్రీహరి ప్రశ్నించారు. తన సామాజికవర్గానికి చెందిన అధికారులను ఈ వ్యవహారంలో కేసీఆర్ ఇరికించారన్నారు.

హరీశ్‌రావు రాజీనామా డ్రామా..

బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు రాజీనామా డ్రామా ఆడుతున్నాడని కడియం శ్రీహరి ఎద్దేవా చేశారు. తొలుత ఆగస్టు 15లోపు సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని, ఇందుకు సీఎం సిద్ధమా ? అని హరీశ్‌రావు సవాల్ విసిరారన్నారు. ఈ విషయంపై సీఎం స్పందించి సవాల్‌ను స్వీకరించారు.ఈ క్రమంలో మళ్లీ హరీశ్‌రావు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీతో పాటు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలన్నింటినీ ఆగస్టు 15వ తేదీలోపు అమలు చేస్తే రాజీనామా చేస్తానని హరీశ్ రావు చెప్పడం డ్రామాగా కడియం శ్రీహరి అభివర్ణిం చారు. హరీశ్‌రావు పక్కా డ్రామా మాస్టరన్నారు.

రూ.100 కోట్లు వెలికితీస్తే దళితులకు పంచుతా..

మోదీకి మంద కృష్ణ కుడిభుజం కదా... నేను కాంగ్రెస్ నుండి రూ.100కోట్లు ప్యాకేజీ తీసుకుంటే ఆయన పరపతితో ఈడీ, సీబీఐ, ఐటీలతో దాడులు చేయించి రూ.100 కోట్లు వెలికితీస్తే ఉమ్మడి వరంగల్‌జిల్లాలోని దళితులకు ఆ నిధులను పంచుతానన్నారు. మందకృష్ణ ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌గా ఉంటే నాకు అభ్యంతరం లేదన్నారు. నేను పుట్టినప్పుడు పుట్టనోడు కూడా నాపై ఆరోపణలు చేస్తే ఎలా ? జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఉంది కదా.. దాంతో దర్యాప్తు చేసి నా కులంపై నిజాలు నిర్ధారించుకోవచ్చన్నారు. తన కూతురు కావ్య నామినేషన్‌ను ఎన్నికల అధికారి ఆమో దించాక అనవసరమైన విషయాలు మాట్లాడడం సరికాదని మీడియా ప్రతినిధులకు సూచించారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య పాల్గొన్నారు.

మంత్రి కొండా సురేఖను కలిసిన మేయర్ సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

రాష్ట్ర అటవి, పర్యావరణ, దేవదాయశాఖ మంత్రి కొండా సురేఖను శనివారం బల్దియా మేయర్ గుండు సుధారాణి హైదరాబాద్ లోని మంత్రి స్వ గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో కొంత మంది కార్పోరేటర్లు వ్యతిరేకించినప్పటికి ఇటివల కాంగ్రెస్‌లో చేరడంతో ఎట్టకేలకు వ్యతిరేకత తగ్గే పరిస్థితి ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇటివల కాంగ్రెస్ లో చేరిన వారందరు నిష్పక్షపాతంగా కలిసి నడిస్తే కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజక వర్గంలో కాగ్రెస్ బలం పుంజుకుంటదని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి ఒకే సామాజిక వర్గం కావడం వల్ల వారి వర్గీయులు అంత కలిసి వచ్చే పరిస్థితి చోటు చేసుకుంటదనే చర్చ సాగుతుంది. ఏది ఏమైనప్పటికి రాజకీయ పరిణామాలు ఏలా మారుతాయో వేచి చూడాల్సిందే.

కార్మికుల హక్కుల కోసం 'మేడే' జయప్రదం చేయండి



నవతెలంగాణ-నర్సంపేట

కార్మికుల హక్కుల కోసం మేడే జయప్రదం చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య కోరారు. శనివారం యూనియన్ మండలం ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల సదానందం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా చాగంటి వెంకటయ్య మాట్లాడారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల 30, 40 ఏళ్లగా పనిచేస్తున్నా ఉద్యోగ భద్రత లేదని గత ప్రభుత్వం తీసుకొచ్చిన మల్టీపర్పస్ వర్కర్ విధానంతో పంచాయతీ కార్మికులు విరామం లేకుండా సేవలందిస్తున్న ఇప్పటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు . రాష్ట్రంలో అనేక పంచాయతీలో పెండింగ్ వేతనాలు ఉన్నాయని వేతనాలు సరైన సమయానికి అందక కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వంపై కనీస వేతనాలు అమలు ఉద్యోగ భద్రత పర్మినెంట్ తదితర అనేక సమస్యలపై తమ హక్కుల కోసం పోరాడితే తప్ప సమస్యలు పరిష్కారం కావని 130 సంవత్సరాల క్రితమే ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేశారన్నారు . ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 12 గంటల విధానాన్ని తీసుకొచ్చి కార్మిక చట్టాలు అన్ని రద్దు చేశారన్నారు. వాటిని అమలు కోసం అందుకే కార్మిక వర్గం అంతా మే ఒకటవ తేదీన మేడే జెండాను ఎగరవేయాలన్నారు. కార్మికులు తమ సమస్యల కోసం నిత్యం ఉద్యమించాలని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటానికి సిద్ధపడాలని పిలుపునిచ్చారు. సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కర రామస్వామి మాట్లాడుతూ సీఐటీయు కార్మిక వర్గ ఐక్యత కోసం సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడుతుందన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం ఒక సీఐటీయు ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.

ఈ దిశలో నర్సంపేట మండలం నుంచి 40 మంది కార్మికులు సీ ఐటీయు లో చేరడం చాలా సంతోషమన్నారు. హక్కుల కోసం పోరాటాలను ఉదతం చేయాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బదాశి అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు పుట్టపాక రాజేందర్, నర్సంపేట మండల ఉపాధ్యక్షులు ఆరెపల్లి శంకర్, కార్యదర్శి వేల్పుల రవి కోశాధికారి కుమ్మరి కుంట్ల రాజు, నాయకులు దవడ పద్మ, చిలువేరు రాధమ్మ, చిన్న పెల్లి లత, కొయ్యల రవి, మరి రాజు, సౌరబ్‌రాజు, మేకల రాజు, జన సమ్మయ్య పాకాల రేణుక, బషీక జమున, రాము తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో గౌతమ్ కాలేజీకి రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు

- విద్యార్థిని హాసిని ఎమ్మెల్యే నాగరాజు అభినందనలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఇంటర్ బైపీసీలో గౌతమ్ జూనియర్ కాలేజీకి రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థిని నాగపురి హాసినిని ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అభినందించారు. హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం జరిగిన విద్యార్థి అభినందనసభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మన వర్ధన్నపేట నియోజకవర్గం హాసన్ పర్తి మండల పరిధి నుంచి ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి మొదటి స్థానం సాదించటం చాలా గర్వ కారణమన్నారు. అలాగే రాబోయే రోజుల్లో మరింత ఉన్నత విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున, నా తరపున ఉన్నత విద్యా కోసం అన్నివిధాలుగా సహకరిస్తామన్నారు. రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించడానికి కృషి చేసిన గౌతమి జూనియర్ కళాశాల యాజమాన్యం, సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగళ్ళపల్లి తిరుపతి, కళాశాల డైరెక్టర్ లు సందరాజు సంతోష్, మంతెన బిక్షపతి, గొట్ట లక్ష్మణ్, బండి పరశురాం, మల్ల ధనుంజయ్, అంబిర శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ బస్సుయాత్రను జయప్రదం చేయాలి : బీఆర్ఎస్



నవతెలంగాణ-పర్వతగిరి

నేడు కేసీఆర్ బస్ యాత్ర,రోడ్ షో ను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్వగృహం లో శనివారం ఏర్పాటు చేసిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమవీరుడు కేసీఆర్ బీఆర్ఎస్‌ను స్థాపించి నేటికి 23ఏళ్లయిన సందర్భంగా పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. 28న నేడు వరంగల్ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించే రోడ్ షో కార్యక్రమంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పాల్గొననున్నారని కార్యకర్తలు, నాయకులు హనుమకొండ చౌరస్తాకి చేరుకొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మార్గం బిక్షపతి, మాజీ జెడ్పీటీసీ మేడిశెట్టి రాములు, వైస్ ఎంపీపీ రాజేశ్వరరావు, ఎంపిటీసీ మాడుగులరాజు, యుగంధర్‌రావు, చిన్నపాక శ్రీనివాస్, ఏర్పుల శ్రీనివాస్, కరిమిల్ల దుర్గారావు, ఎం.సుధాకర్, చింతల శ్రీనివాస్ పాల్గొన్నారు.

అక్రమంగా మొరం తరలిస్తే చర్యలు

నవతెలంగాణ-దామెర

దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని కోగిలవాయి శివారులోని చంద్రగిరి గుట్టల వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా మొరం తరలిస్తున్న జెసిబి, రెండు టిప్పర్లను ఎస్సై కొంక అశోక్ పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనుమతులు లేకుండా మొరం తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

మండుటెండలో పెన్షన్ కోసం వృద్ధుల పాట్లు



నవతెలంగాణ-ఖానాపురం

ఒకవైపు మండుతున్న ఎండలు.. మరోవైపు జనం గొంతు ఎండుతుంది. వడదెబ్బలతో అస్వస్థత పాలవుతున్నారు. ఈ పరిస్థితులు కనుల ముందే కనిపిస్తున్న పింఛన్ల పంపిణీ కేంద్రం వద్ద కనీస సౌకర్యాలు కల్పించడం లేదు. మండల కేంద్రంలోని పోస్ట్‌ఆఫీస్ వద్ద ఎండల్లో రెండు మూడు రోజులగా ఆసరా పింఛన్‌లు పంపిణీ చేస్తున్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు పోస్ట్ ఆఫీస్ ల వద్ద బారులు తీరుతున్నారు. ఎండ తీవ్రత రోజు రోజుకి పెరుగుతుంది. నెల చివరిలో పంపిణీ చేస్తున్న పింఛన్లు మరుసటి నెలలో రాదని భయంతో ఎండలలోనూ పడిగాపులు కాస్తున్నారు. వేసవిలో పింఛన్ల పంపిణీ చేసే ప్రదేశం వద్ద టెంటు, మంచినీరు వంటి కనీస సౌకర్యాలు కల్పించాల్సి ఉండగా.. అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండ తీవ్రతతో వడదెబ్బ తగిలిన వద్దులు అస్వస్థత పాలయ్యే ప్రమాదం పొంచి ఉన్నందున వెంటనే టెంటు, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

కావ్యను అధిక మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ మం డల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ కోరారు. మండలంలోని అన్నారం షరీఫ్ పరిధిలోని అన్నారం, పెద్దతండా, ధూప తండా, మొత్యాతండా, రావూర్ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం ను శనివారం అన్నారం షరీఫ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కే ఆర్.నాగరాజు నాయకత్వంలో వర్ధన్నపేట నియోజకవర్గంలో పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యకు అత్యధిక మెజారిటి అందించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్ర మాలు, పథకాల గురించి ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపా ధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, నాయకులు గొడుగు బిక్షపతి, బండి రమేష్, సతీష్, భాస్కర్‌నాయక్, సోమారం మాజీ ఎంపీటీసీ మహ్మద్ అలీ, సీనియర్ నాయకులు బాబు, చాంద్, హేమ్లు నాయక్, రమేష్, బంటి, మండ రవి, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అవయవ దానంతోనే జీవితానికి సార్థకత



నవతెలంగాణ-కాశిబుగ్గ

అవయవదానంతోనే మనిషి జీవితం సార్థకం అవుతుందని తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కోన్‌రెడ్డి మల్లారెడ్డి అన్నారు. శనివారం నగరంలోని గోపాలపురం ప్రాంతానికి చెందిన పొనుగోటి సరళ అనారోగ్యంతో మరణించగా కుటుంబ సభ్యుల అంగీకారంతో అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సిబ్బంది, ఎల్వీ ప్రసాద్ నేత్ర సేకరణ నిపుణులు నరేందర్ ద్వారా సరళ నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ సరళ తాను మరణిస్తూ మరో ఇద్దరు అందులకు చూపునిచ్చి అమరజీవిగా నిలిచిందన్నారు. నేత్ర, శరీర అవయవ దానాలు చేయడాన్ని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. అనంతరం సరళ కుటుంబ సభ్యులు విశ్వనాథరావు, శ్రీనద రావు, హరినాధరావులకు కృతజ్ఞతలు తెలియజేసి నేత్రదాన సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమంలో బంధుమిత్రులు ప్రకాష్‌రావు, జనార్దన్‌రెడ్డి,జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్‌తో వాక్ అండ్ ఓట్



నవతెలంగాణ-హన్మకొండ

ఉద్యమకారుడిని, నిస్వార్థ సేవకుడిని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్ ఓటును అభ్యర్థించారు. నగరంలోని వడ్డేపల్లి బండ్‌పై మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ తో కలిసి శనివారం ఉదయం ప్రచారంలో పాల్గొన్నారు. వాకర్స్ సమస్యలు వాకబు చేస్తూ ఓటు అభ్యర్థించారు. ప్రజా సేవ చేసేందుకు ఒక్క అవకాశం ఇవ్వండని కోరారు. వరంగల్‌నగర అభివృద్ధికి బీఆర్ఎస్ కృషి చేస్తుందన్నారు. అనంతరం స్థానికంగా ఉన్న టీ స్టాల్ వద్దకు వెళ్లి అక్కడ ఉన్న ప్రజలకు టీ పోసి వినూత్నంగా ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పత్తి సంపత్ రెడ్డి, పుల్లయ్య, హరి, రాకేష్, ప్రశాంత్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

క్వారీలు, క్రషర్లను మూసివేయాలని అధికారులకు ఫిర్యాదు

నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని తహరాపూర్,పెద్దకోడెపాక, గోవిందా పూర్, ప్రగతి సింగారం, నేరేడుపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన బ్లాస్టింగ్ క్వారీలు, స్టోన్ క్రషర్లలను తక్షణమే మూసి వేయాలని పరకాల ఏఎంసి మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పిటిసి చల్లా చక్రపాణి, మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డిలు అధికారులను కోరారు. ఈ మేరకు శనివారం హనుమ కొండ జిల్లా కలెక్టర్, మైనింగ్ ఏడి, పరకాల ఆర్డిఓ, పరకాల ఏసీపీ, తహసిల్దార్ సుభాషిని, ఎస్సై ప్రమోద్ కుమార్‌లకు వేరువేరుగా ఫిర్యాదు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ శివారులో ఉన్న గుట్టలను రాజకీయ నేపథ్యం కలిగిన ప్రైవేటు వ్యాపారులు లీజుకు తీసుకొని స్టోన్ క్వారీలు, క్రషర్లు, డాంబర్ ప్లాట్లు నడుపుతున్నట్లు తెలిపారు. సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధంగా రాత్రింబవళ్లు భారీ బోర్ బ్లాస్టింగులు చేపడుతుండడంతో సమీపగ్రామాల్లోని ఇండ్లు



బీటలు వారుతున్నాయని, వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, గుండె జబ్బు గలవారు ప్రాణభయంతో బిక్కుబిక్కుమంటున్నట్లు తెలిపారు. డాంబర్ ప్లాంట్ నుండి వెలువడే కార్బన్ మోనాక్సైడ్ లాంటి విషపూరిత వాయువులతో అనారోగ్యాలబారిన పడుతున్నట్లు తెలిపారు. ఈ విషయమై పలమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. ఇదే విషయమై అన్ని ఆధారాలతో రాష్ట్ర హైకోర్టులో 2017లోచార్జిషీటు దాఖలు చేసినట్లు వేసినట్లు తెలిపారు. పెద్దకోడపాక రెవెన్యూ శివారు పరిధిలోని సర్వే నెంబర్ 633/1 లో ప్రభుత్వ భూములను పేద దళితులకు పంపిణీ చేయగా ఆ భూమినిక్వారీల యజమానులు లీజుల పేర్లతో లాక్కొని పేదలకు అన్యాయం చేస్తున్నట్లు తెలిపారు.

సుప్రీంకోర్టు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బ్లాస్టింగ్ క్వారీలు, క్రషర్లు, డాంబర్ ప్లాంట్లను వెంటనే మూసివేయాలని, పేద దళితుల నుండి లాక్కున్న భూములు తిరిగి పేదలకు ఇప్పించి న్యాయం చేయాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కొమ్ముల భాస్కర్, నాయకులు మారపల్లి రవీందర్, దుబాసి కృష్ణమూర్తి పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులను జూన్ నాటికి పూర్తి చేయాలి

నవతెలంగాణ-సుబేదారి

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపడుతున్న అభివద్ధి పనులను జూన్లో పాఠశాలల పున:ప్రారంభం నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మండలాల ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు, ఏఈలు, మున్సిపల్ అధికారులతో సమీక్షాసమావేశాన్నినిర్వహించారు. అభివృద్ధిపనులపై మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నా రు. ఆయా పనులపురోగతిపై అధికారులతో సమీక్షించారు. ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా ? అనిఅధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో మైనర్‌రిపేర్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో విద్యుత్, టాయిలెట్స్, ఇతర పనులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. మే 20వ తేదీలోగా పాఠశాలల్లో మైనర్ రిపేర్లు పూర్తి కావాలన్నారు. మైనర్ రిపేర్లను గడువు లోగా పూర్తి చేస్తే పెయింటింగ్ అనంతరం జూన్ 10 నాటికి అంతా సిద్ధం చేయాలన్నారు. పాఠశాలల్లో చేపట్టే పనుల్లో నాణ్యతగా గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఈవో డాక్టర్ అబ్దుల్‌హై, అడిషనల్ డీఆర్డీవో శ్రీనివాసరావు, సీపీవో సత్యనారాయణరెడ్డి, డీసీవో నాగేశ్వర్‌రావు, మున్సిపల్ ఈఈ రాజయ్య, బీసీ, మైనారిటీ వెల్ఫేర్ డీడీ రాంరెడ్డి, మేన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యశోద హాస్పిటల్‌లో అత్యాధునిక డావిన్సీ ఎక్స్ఐ రోబోటిక్ సర్జికల్ సిస్టం

సర్జికల్ గ్యాస్ట్రో స్పెషలిస్ట్ డాక్టర్ కోన లక్ష్మీ కుమారి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సోమాజిగూడలోని యశోద హాస్పిటల్‌లో ఇప్పుడు అత్యాధునిక డావిన్సీ ఎక్స్ఐ రోబోటిక్ సర్జికల్ సిస్టమ్ అందుబాటులోకి వచ్చింది అని కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, మినిమల్ యాక్సెస్ జీఐ సర్జన్, మెటబాలిక్, బారియాట్రిక్ సర్జన్ నిపుణులు డాక్టర్ కోన లక్ష్మీ కుమారి అన్నారు. హనుమకొండ ప్రైవేట్ హెూటల్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కోన లక్ష్మీకుమారి మాట్లాడుతూ "ఖచ్చితత్వంతో శస్త్రచికిత్స ఫలితాలను మెరుగుపరచడానికి రూపొందించబడిన డావిన్సీ ఎక్స్ఐ రోబోటిక్ సర్జికల్ సిస్టమ్ విశేషమైన పురోగతిని అందిస్తుంది అని అన్నారు. సాంప్రదాయ ఓపెన్ సర్జరీ లేదా లాపరోస్కోపిక్ విధానాలతో పోలిస్తే, ఈ వినూత్న వ్యవస్థ అనేక ప్రయోజనాలను అందించి, రోగులకు వేగంగా కోలుకునేలా చేస్తుందని తెలిపారు. డావిన్సీ ఎక్స్ఐ వ్యవస్థ అత్యంత ముఖ్యమైన ప్రయోజనాల్లో ఒకటి సర్జన్ చేతిప్రకంపనలను తొలగించే సామర్థ్యం. ఇది సున్నితమైన, క్లిష్టమైన సర్జరీల సమయంలో అత్యంత ఖచ్చితత్వంతో ఎటువంటి ఆటంకం లేకుండా సర్జన్ నిర్దేశకత్వంలో పనిచేస్తుందన్నారు. సాంప్రదాయ ఓపెన్ సర్జరీలలో తరచుగా పెద్ద కోతలు అవసరమవుతాయి. లాపరోస్కోపిక్ సర్జరీల్లో అనేక చిన్న కోతలు చేయాల్సి వస్తుంది కానీ డావిన్సీ ఎక్స్ఐ వ్యవస్థ కనిష్టకోతలతో శస్త్రచికిత్సలు చేయడానికి వీలు కల్పిస్తుంది. ఈ చిన్న కోతలు చుట్టుపక్కల కణజాలాలకు అవయవాలకు జరిగే గాయాల్ని తగ్గిస్తాయి. ఫలితంగా రోగులకు నొప్పి మచ్చలు తగ్గుతాయి అని తెలిపారు.

నిజాయితీ గల జర్నలిస్టులే దేశ ప్రగతి రథచక్రాలు

హోటల్ స్వాగత్ గ్రాండ్ యజమాని గణపతిరెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

నిజాయితీ గల జర్నలిస్టులే దేశ ప్రగతి రథ చక్రాలు అని హెూటల్ స్వాగత్ గ్రాండ్ యజమాని పాడి గణపతి రెడ్డి అన్నారు. చింతగట్టు క్యాంపు సమీపంలోని ఎర్రగట్టుగుట్ట హెూటల్ స్వాగత్ గ్రాండ్ బంకెట్ హాలులో శనివారం హసన్‌పర్తి రిపోర్టర్ కందుకూరి సంజీవ్ అధ్యక్షతన జరిగిన 'నవ తెలంగాణ' వరంగల్ ఉమ్మడి జిల్లా మండల విలేకరుల శిక్షణ తరగతుల్లో నవ తెలంగాణ దిన పత్రిక రాష్ట్ర జనరల్ మేనేజర్ వెంకటేష్, జిల్లా మేనేజర్ దేవేందర్‌రావు, వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి దయాసాగర్‌తో పాటు హోటల్ స్వాగత్ గ్రాండ్ యజమాని పాడి గణపతిరెడ్డి వక్తలుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పాడి గణపతిరెడ్డి మాట్లాడుతూ సమాజంలో నిజాయితీ కలిగిన జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమన్నారు. పత్రికలు సమాజ హితం కోసమే పని చేయాలి తప్ప వ్యక్తిగత ప్రయోజనాలకు కాదన్నారు. పత్రికలు రాజకీయ పార్టీల స్వప్రయో జనాలకే పరిమితమై ప్రజా ప్రయోజనాలను విస్మరిస్తు న్నాయన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పత్రికలు పని చేసినప్పుడే సమాజంలో ఆమనుగడ కొనసాగిస్తాయన్నారు. సమాజహితం కోసం పని చేస్తున్న నవ తెలంగాణ దినపత్రిక విలేకరుల పనితీరు అభినందనీయమన్నారు. రాష్ట్ర జనరల్ మేనేజర్ వెంకటేష్, వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో పత్రికలు మనుగడ కొనసాగించాలంటే ప్రభుత్వ ప్రోత్సాహం అవసరమన్నారు.

ప్రజాదరణ పొందుతూ నిబద్ధతతో మెరుగైన సమాజం కోసం నవ తెలంగాణ పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో నవ తెలంగాణ జిల్లా ఇంచార్జీ ప్రశాంత్, సర్క్యులేషన్ జిల్లా ఇంఛార్జి శ్రీనివాస్, హనుమకొండ, వరంగల్ జిల్లాల స్టాఫ్ రిపోర్టర్లు టీవీ.రాజు, వివిధ మండలాల విలేకరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచాలి : కలెక్టర్ సిక్తాపట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు స్వీప్ ఆధ్వర్యంలో ఓటర్లను చైతన్యపర్చే విధంగా విభిన్న కార్యక్రమాలను నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేలా స్వీప్ ఆధ్వర్యంలో చేపట్టిన, చేపట్టనున్న కార్యక్రమాలపై స్వీప్ కోర్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ యువ ఓటర్లు, మహిళలు, విభిన్న వర్గాలను ఓటరు చైతన్య కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయాలన్నారు. కళాశాలల్లో విద్యార్థులతో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పోలింగ్ తేదీ, ఓటు వేయడం, ఓటు ప్రాముఖ్యత ను తెలియజేస్తూ ఓటింగ్ శాతం పెరిగేందుకు సామాజిక మాధ్యమాల్లో విస్తత ప్రచారం సాగించాలన్నారు. కరపత్రాలు, హెూర్డింగ్ లు, తదితర ప్రచార సాధానాలని వినియోగిస్తూ ఓటింగ్ శాతాన్ని పెంచాలన్నారు. ఈ నెల 28న మహిళా సంఘాలతో ఓటరు చైతన్య కార్యక్రమాలను నిర్వహించేవిధంగా స్వీప్ కషి చేయాలన్నారు. స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు చైతన్య కార్యక్రమాలలో భాగంగా ర్యాలీలు నిర్వహించాలన్నారు. ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్ వాలంటీర్లను భాగస్వామ్యం చేయాలన్నారు. ఓటరు చైతన్య కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా స్వీప్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు చేపట్టిన, ఇకముందు చేపట్టనున్న కార్యక్రమాల గురించి అడిషనల్ డీఆర్డీవో శ్రీనివాస రావు వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి, పరకాల, హనుమకొండ ఆర్డీవోలు నారాయణ, వెంకటేష్, , స్వీప్ కమిటీ సభ్యులు డీపీవో లక్ష్మీ రమాకాంత్, సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ భానుప్రసాద్, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్, డీఈవో డాక్టర్ అబ్దుల్ హై, డీఎంహెచ్ వో డాక్టర్ సాంబశివరావు, జిల్లా సంక్షేమ అధికారి మధురిమ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, డీఐఈవో గోపాల్, జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ అశోక్ కుమార్, మెప్మా డీఎంసీ రజిత రాణి, తదితరులు పాల్గొన్నారు.

ఫార్మసీ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

- **డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ ఆచార్య గాదె సమ్మయ్య**

నవతెలంగాణ-ఎన్‌జీవోస్ కాలనీ

ఫార్మసీ విద్యనభ్యసించే విద్యార్థులకు దేశ, విదేశాల్లో ఉజ్వల భవిష్యత్ ఉందని కేయూ ఫార్మసీ డీన్ ఆచార్య గాదె సమ్మయ్య పేర్కొన్నారు. కాజీపేట సోమిడి తాళ్ల పద్మావతి ఫార్మసీ కళాశాలలో శనివారం జరిగిన ఫ్రెషర్స్ డే వేడుక లకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నగాదే సమ్మయ్య మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని ఫార్మసీ పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులు తమ అమూల్యమైన ఫార్మసిస్ట్ సర్టిఫికెట్‌ను కిరాయికి ఇవ్వడం వల్ల డ్రగ్స్ అండ్ కాస్మొటిక్‌యాక్ట్‌కు భంగం అవుతుందని తెలిపారు. డ్రగ్స్ అండ్ కాస్మొటిక్ యాక్టును గౌరవించాలని డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా, ఫార్మసిస్టు సూచనలు లేకుండా మందులు వాడినట్లయితే ప్రజల ఆరోగ్యానికి పెను ప్రమాదం ఉందని తెలిపారు. ప్రజల ఆరోగ్య రక్షణలో ఫార్మసిస్ట్ పాత్ర వెన్నుపూస వంటిదని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాల్సిన ఫార్మసీ విద్యార్థిని విద్యార్థులు తమ అమూల్యమైన ఫార్మసిస్టు సర్టిఫికెట్ను కిరాయికిచ్చి ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారని హెచ్చరించారు. ప్రతి విద్యార్థి సైంటిఫిక్ విధానాన్ని అలవర్చుకొని కొత్త మందులు కనుగొనడంలో నిమగ్నం కావాలని, ఫార్మసిస్ట్ మందులపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఫార్మసీ విద్యార్థులు రిటైల్ హోల్‌సేల్, మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో ముందుకు కొనసాగాలని, ఫార్మసిస్టుకు పేషెంట్‌కు పరోక్ష సంబంధం ఉంటుందని, డాక్టర్ పేషెంట్‌కు ప్రత్యక్ష



సంబంధం ఉంటుందన్నారు. డిస్ట్రిక్ట్ ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ పి.భాగ్యలక్ష్మి, యువ ఎంటర్ప్రైజెస్ డాక్టర్ ఎం.మహేష్, వి.మహేష్‌లు తమ జీవిత అనుభవాలను విద్యార్థిని విద్యార్థులతో పంచుకున్నారు విద్యార్థులు మానసిక ధైర్యం కలిగి చదువును ఆధారం చేసుకొని జీవించాలని సూచించారు సాఫ్ట్‌వేర్ స్కిల్స్ పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు చిన్న విషయాలకు చలించి ఆత్మహత్యలు చేసుకోవద్దని సూచించారు కష్టపడి చదివి తల్లిదండ్రులు, గురువులను గౌరవించి మంచి సమాజం కోసం పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా తాళ్లపద్మావతి కళాశాల చైర్మన్ తాళ్ల మల్లేశం డైరెక్టర్ డాక్టర్ తాళ్ల వరుణ్, తాళ్ల వైష్ణవి, వరుణ్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ బి.శ్రీనివాస్‌లు విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయాలి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-శాయంపేట

రేగొండ మండల కేంద్రంలో ఈనెల 30న పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించబోయే భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యే బహిరంగ సభను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. దామెర మండలం ఎస్ఎస్ఆర్ హోటల్లో శాయంపేట మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో శనివారం ఎమ్మెల్యే సమావేశం నిర్వహించి మాట్లాడారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టేలా, ప్రధానిగా రాహుల్ గాంధీని చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలలో అమలు చేసిన ఐదు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. మండల పరిధిలోని ఎంపిటిసి పరిధిలో 500 మంది చొప్పున 12 ఎంపీటీసీల పరిధిలో 6వేల మంది సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొనే భారీ బహిరంగ సభకు తరలి వచ్చి సభను జయప్రదం చేయాలని నాయకులకు సూచించారు. ఈ సమా వేశంలో పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు మార్క విజయ్, అధికార



ప్రతినిధి గాజర్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, నాయకులు చిందం రవి, మారపల్లి రవీందర్, డిటి రెడ్డి, బాసాని శాంతా రవి, కుమారస్వామి, జంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో నడుస్తోన్న రాక్షస పాలన

పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరు

రాష్ట్రంలో ప్రజా పాలన కాదు రాక్షస పాలన నడుస్తోందని, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా శనివారం నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం కటాక్షపూర్, హౌజుబు జుర్గు , నీరుకుళ్ళ, పెంచికలపేట, చౌళ్ళపల్లి, కొత్తగట్టు, మల్కపేట, గూడెప్పాడ్, ఆత్మకూరు, తిరుమలగిరి గ్రామాలలో బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ఫేక్ కేసులు, లీకులు తప్పా కాంగ్రెస్ పార్టీకి పాలన చేతకాదన్నారు. నీళ్ల లేక పొలాలు ఎండిపోతుంటే ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కిందన్నారు.మత రాజకీయాలకు బీజేపీ పెట్టింది పేరన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో జరిగిన తప్పిదాలను పరిగణలోకి తీసుకుని ముందుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ మోసాలను గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలన్నారు.



దమ్ముంటే ఉంటే అన్ని హామీలు అమలు చేసి ఎన్నికల్లో ఓటు అడగ దానికి రావాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. మే 13 న జరిగే పోలింగ్ లో బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లేతాకుల సంజీవ రెడ్డి,నాయకులు కాంతాల కేశవరెడ్డి,బొల్లోజు కుమారస్వామి, బొల్లె బోయిన రవి యాదవ్, సాజావురు రాజేశ్వర రావు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, యూత్ నాయకులు, ఆయా గ్రామాల కమిటీ అధ్యక్షకార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ స్లిప్పుల పంపిణీ

నవతెలంగాణ-శాయంపేట

మే 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని తహసిల్దార్ సుభాషిని ఆదేశాల మేరకు బిఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ స్లిప్పులను అందజేస్తున్నారు. శాయంపేట గ్రామంలోని పోలింగ్ స్టేషన్ 305 పరిధిలోని ఓటర్లకు బిఎల్ఓ రత్నమాల శనివారం ఇంటింటికి వెళ్లి ఓటర్ స్లిప్పులను పంపిణీ చేశారు. ఎన్నికల



రోజున ఓటర్ స్లిప్ తో పాటు ఆధార్ కార్డు, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు తీసుకొని వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క ఓటరు విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.

దళారీ వ్యవస్థ నిర్మూలనకే కొనుగోలు కేంద్రాలు

నవతెలంగాణ-శాయంపేట



రైతులను దళారీ వ్యవస్థ నుండి కాపాడడానికి గ్రామాలలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు రైతునాయకులు బోనెపల్లి రఘుపతి రెడ్డి అన్నారు. మండలంలోని ప్రగతి సింగారలో శనివారం ఓరుగల్లు జిల్లా సహ కార మార్కెటింగ్ సంఘం (ఒడిసిఎంఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘు పతిరెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని తాలులేకుండా 17శాతం లోపు తేమ ఉండేలా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2203, సాధారణ రకానికి 2183 మద్దతు ధర చెల్లిస్తున్న ట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు రైతు ఆధార్‌కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం, బ్యాంకు ఖాతా జిరాక్స్ కాపీలను కొనుగోలు కేంద్రం నిర్వాహకు లకు అందజేయాలని సూచించారు. రైతులు వరి ధాన్యం కొను గోలు కేంద్రా న్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు గొంగడి సుధాకర్ రెడ్డి, చిలకల కొమరయ్య, మోరే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మత్తుపదార్థాల నిర్మూలనపై పోలీసుల ప్రచారం

నవతెలంగాణ-శాయంపేట



గ్రామాలలో విచ్చలవిడిగా రవాణా అవుతున్న ప్రభుత్వ నిషేధిత గంజాయి, కల్తీ కల్లుకు యువత బానిసై ప్రాణాలు కోల్పోతున్నారని, గంజాయి కల్తీకల్లును నిర్మూలించాలని, మన సమాజాన్ని కాపాడుకోవాలని పోలీసులు యువతను చైతన్యవంతం చేయడానికి వాల్ పోస్టర్ల ద్వారా ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో ముద్రించిన వాల్‌పోస్టర్లను శనివారం శాయంపేట పోలీసులు మండల పరిధిలోని గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో అతికించారు. గంజాయి కల్తీకల్లు సేవించడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నట్టు మద్యం ప్రియులకు అవగాహన కల్పిస్తున్నారు.

ప్రమాదంలో భారత రాజ్యాంగం

నవతెలంగాణ-ఎల్కతుర్తి



ప్రమాదంలో పడుతున్న భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవ డానికి ఈనెల 29న హుస్నాబాద్ బస్‌డిపోకు ఎదురుగానున్న బిఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే రాజ్యాంగ పరిరక్షణ సదస్సును విజయవంతం చేయాలని హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ కవ్వా లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ సభను విజయవంతం చేయడానికి ప్రజాస్వామికవాదులు, నిరుద్యోగ యువత,రైతులు,ప్రజా కుల సంఘాలు ప్రతినిధులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచ దేశాలల్లో భారత రాజ్యాంగం కొనియాడబడుతుంటే బిజెపినాయకులు రాజ్యాంగాన్ని మారుస్తామని బహిరంగంగానే ప్రకటిస్తున్నారని ప్రజావ్యతిరేక పాలన చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి తెస్తున్న బిజెపికి బుద్ధి చెప్పడానికి రాజ్యాంగాన్ని రక్షించడానికి ప్రజలందరూ సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ జేఏసీ కో-ఆర్డినేటర్ డ్యాగల సారయ్య, ప్రొఫెసర్ వీరన్న నాయక్, టీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు సాతురి వెంకన్న, టీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు, సాతూరి చంద్రమౌళి, దళిత నాయకుడు, ఇంద్రసేనారెడ్డి, ఎండి.అక్తర్, కాంగ్రెస్ నాయకులు సంతాజి, గోలి రాజేశ్వరరావు, గొర్రె మహేందర్, ఎర్రోళ్ల చైతన్య, ఎర్రోళ్ల సురేష్, అంబాల శ్రీకాంత్, అంబాల జగన్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-హనుమకొండ

బీఆర్ఎస్ 23వ ఆవిర్భావ దినోత్సవాన్ని బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ ఎగరవేశారు. పార్టీ వ్యవస్థాపక సభ్యులు , ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేశారు. అనంతరం జరిగిన సమావేశంలో దాస్యం మాట్లాడుతూ కెసిఆర్ కృషితో స్వరాష్ట్రసాధన లక్ష్యాన్ని ముద్దాడామని వచ్చిన తెలంగాణలో పదేండ్లు తెలంగాణను అభివృద్ధిలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపామని అన్నారు. 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షల సాధనకు కృషి చేశామని బీఆర్ఎస్ పార్టీ, శ్రేణుల శ్వాస, ధ్యాస తెలంగాణమే అని అన్నారు. ఇప్పుడు ప్రజలు మాకు ఇచ్చిన ప్రతిపక్ష హోదాలో ప్రజల తరపున పోరాడుతామని పోరాట యోధుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే అని అన్నారు. 23 ఏండ్ల పార్టీ ప్రస్థానం ఎన్నో ఎత్తుపల్లాలను చూసిందని ప్రజలు మెచ్చిన మహానాయకుడు కేసీఆర్ అని బీఆర్ఎస్ పార్టీకి బలం బ బలగం కార్యకర్తలే అని అన్నారు. ఉద్యమంలో అన్ని వర్గాలు భారత రాష్ట్ర సమితికి అండగా నిలిచాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలి డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాశ్, మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు నాగూర్ల వెంకటేశ్వర్లు, వాసుదేవరెడ్డి, మాజీ కుడా చైర్మన్లు సంగంరెడ్డి సుందర్ రాజ్‌యాదవ్, మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు, డివి జన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి రమేష్ పరామర్శ

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల కేంద్రంలో శనివారం మరణించిన కందుకూరి ఆంజనేయులు మృతదేహాన్ని తంగళ్ళపల్లి రమేష్ సందర్శించి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్, పాక రమేష్, రమేష్ చారి, అంబాల జగన్, చిలుముల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మనసు తెలుగు దినపత్రిక
జనగామ
ఆదివారం | ఏప్రిల్ 28, 2024 | www.navatelangana.com

తాగునీటి సమస్య లేకుండా చూడాలి : ఎంపీపీ 'చిట్ల'



నవతెలంగాణ-లింగాలఘనపురం

వేసవి కాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని గ్రామాల్లో మంచి నీటి సమస్య లేకుండా చూడాలని ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, ఎంపీపీ గౌరవ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఉన్నందువలన సర్వసభ్య సమావేశంలో ముఖ్యంగా త్రాగు నీటిపై చర్చ ఉన్నప్పటికీ, ఆ శాఖలకి సంబంధించిన అధికారులు ఎవరూ సమావేశానికి హాజరు కాకపోవడం పట్ల ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నతాధికారులకు రిపోర్టు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జలేందర్ రెడ్డి, ఎంపీవో మల్లిఖార్జున్, వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అధికారులు, ఎంపీటీసీలు, స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

- సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ని గెలిపించండి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్

నవతెలంగాణ-జనగామ

భువనగిరి పార్లమెంట్ పరిధిలో సీపీఎం నుండి పోటీ చేస్తున్న ఎండి జహంగీర్ గెలుపే లక్ష్యంగా సీపీఎం కార్యకర్తలు పని చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎండి అబ్బాస్ హాజరై మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాలు కమ్యూనిస్టుల కంచుకోట అని తెలిపారు. ఈప్రాంతం నుండి కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం పార్లమెంట్‌లో ఉండాలని కమ్యూనిస్టుల గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని వారు అన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీలో ఉన్న బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఎవరికి ప్రజా సమస్యలపై అవగాహన లేదని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోక నిరుద్యోగ సమస్యతో నిరుద్యోగుల కుటుంబాలను పోషించుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుస్థితికి గత పాలకులే కారణమన్నారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఉన్న ఓటర్లకు ఎర్రజెండాను గెలిపించడం కొత్తేమి కాదన్నారు. ప్రస్తుత రాజకీయాల్లో ఎవరు ఏ పార్టీలో ఉంటున్నారో అర్థం కావడం లేదన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న పార్టీలు, అభ్యర్థుల చరిత్ర, సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ ముందు వారుపనికిరావని అన్నారు. ప్రజలందరూ ఆలోచనచేసి ప్రలోభాలకు గురికాకుండా నీతి నిజాయితీతో కూడిన రాజకీయాలు చేస్తున్న సిపిఎం అభ్యర్థి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓట్లు వేసి అధిక మెజారితో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారం ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య తగాదాలు సృష్టించి పబ్బం గడుపుతున్న చరిత్ర బీజేపీదని విమర్శించారు. భువనగిరి పార్లమెంటుకు మూడుసార్లు ఎన్నికలు జరిగితే రెండుసార్లు కాంగ్రెస్, ఒక్కసారి బీఆర్ఎస్ గెలిచిందన్నారు. రెండుసార్లు కాంగ్రెస్ గెలిస్తే ఇద్దరు అన్నదమ్ములే పరిపాలన చేశారన్నారు. వారి పరిపాలనలో భువనగిరి ఏం అభివృద్ధి చెందిందో వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలంటే డబ్బు, మద్యం కాదన్నారు. అందుకే డబ్బు రాజకీయాలను ఓడించాలన్నారు. సమస్త కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడింది ఎర్రజెండా అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవి రమణ, రాష్ట్ర నాయకులు పుప్పాల శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇర్రి అహల్య, సాంబరాజు యాదగిరి, సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, పోత్కనూరి ఉపేందర్, బెల్లంకొండ వెంకటేష్, బుక్క చందునాయక్, బొట్ల శేఖర్,బాల్నే వెంకట మల్లయ్య అన్నబోయిన రాజు, సురేష్, నర్సింహులు, రాములు, ఎల్లయ్య, బలరాం తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే సామాన్యుడికి న్యాయం

- కిరణ్ కుమార్ రెడ్డి స్ట్రీట్ మీటింగ్‌లో నాయకులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సమాజంలో సామాన్య మానవుడికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని, పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పలువురు కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయం నుండి జనగామ ఆర్టీసీ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడ జరిగిన స్ట్రీట్ మీటింగ్‌కు డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మునుగోడు ఎమ్మెల్యే, భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్త కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, సీపీఐ నాయకులు సిహెచ్ రాజారెడ్డి, అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు మాట్లాడారు. గతంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కొద్ది తేడాతో పార్టీ ఓటమి చెందిందని, గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి 20 వేల దొంగ ఓట్లతో మోసానికి పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబమని, అందరూ సీనియర్లే అయినందున ఒకరినొకరు గౌరవించుకోవాలని స్పష్టం చేశారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులను ముఖ్యమంత్రి చేస్తానని ఇచ్చిన హామీలతో పాటు పలు హామీలను తుంగలో తొక్కారన్నారు. కాంగ్రెస్‌ను విమర్శించే హక్కు బీఆర్ఎస్‌కు లేదని, మిగిలిన ఆ పార్టీ నాయకుల కోసం తీహార్ జైలు ఎదురుచూస్తుందన్నారు. బీఆర్ఎస్ నాయకుల పాపం పండినందునే గత ఎన్నికల్లో ప్రజలు వారిని పక్కకు పెట్టారన్నారు. భువనగిరి పార్లమెంట్‌తో పాటు జనగామ ప్రాంతాలు కాంగ్రెస్ పార్టీకి అడ్డా అని పేర్కొన్నారు. కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థి గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్,మున్సిపల్ మాజీ చైర్మన్‌లు సుధాకర్, సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి మల్లారెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాదెపాక రామచంద్రం,పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికె ఇందిరా కృష్ణస్వామి, యూత్ జిల్లా అధ్యక్షులు శివరాజ్ యాదవ్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వేముల మల్లేశం, నాయకులు శ్రీరామ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ స్లిప్పుల పంపిణీ

- తహసీల్దార్ కోడి చింతల రాజు

నవతెలంగాణ-నెల్లికుదురు

త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఓటర్‌లకు ఓటర్ స్లిప్పులను అందిస్తున్నట్లు నెల్లికుదురు మండల తహసిల్దార్ కోడ్ చింతల రాజు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో ముందస్తుగా ఓటర్లకు ఓటర్ స్లిప్పులను అందిస్తున్నామని, దీని ఆధారంగా నేరుగా వెళ్లి వారు ఓటు వేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఎవరికీ భయపడకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రసన్న, బీఎల్ఓలు పద్మ, స్వప్న, రమేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



నిత్యం ప్రజల మధ్యనే ఉండే... సీపీఎం అభ్యర్థినే గెలిపించండి...

నవతెలంగాణ-జనగామ

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ నిత్యం ప్రజల్లో ఉండే సీపీఎం పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌కు ఓటేసి గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పుప్పాల శ్రీకాంత్ కోరారు. భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం జనగామ మండలం యశ్వంతపూర్‌లో భువనగిరి పార్లమెంటు సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రజల కోసం పోరాడేది ఒక్క సీపీఐ(ఎం) మాత్రమేనని, ఇప్పటికే పోరాటాల ద్వారా అనేక సమస్యలను పరిష్కరించిన చరిత్ర ఎర్రజెండాకి ఉందని అన్నారు. ఎన్నికలకు ముందు మాయమాటలతో అనేకమంది వచ్చి ఓట్లు అడుగుతారని.. వారిని నమ్మొద్దని సూచించారు. నికరంగా ప్రజల కోసం నిజాయితీగా పని చేసే సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని పిలుపు నిచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ చరిత్ర ప్రజలందరికీ తెలిసిందేనన్నారు. ఎర్రజెండా మాత్రమే ప్రజల సమస్యలపై గళం విప్పుతుందని చెప్పారు. ప్రస్తుత రాజకీయాల్లో ఎవరు ఏ పార్టీలో ఉంటున్నారో అర్థం కావడం లేదన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న పార్టీలు, అభ్యర్థుల చరిత్ర.. సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ ముందు పనికిరావని అన్నారు. ఓటు విలువ చాలా ముఖ్యమైనదని, ధనవంతునికైనా.. పేదవానికైనా ఒకే ఒకటి ఉంటుందని చెప్పారు. ప్రజలందరూ ఆలోచన చేసి ప్రలోభాలకు గురికాకుండా ఓటు వేయాలన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీజేపీ ప్రజలకు ఉపయోగపడే పనులు చేయకుండా ప్రజావ్యతిరేక తప్పుడు పనులు చేస్తోందని తెలిపారు. ప్రజల మధ్య తగాదాలు సృష్టించి పబ్బం గడుపుతున్న చరిత్ర బీజేపీదని విమర్శించారు. గ్యాస్, పెట్రోల్ ధరలు పెరగడానికి ఆ పార్టీనే కారణమన్నారు. భువనగిరి పార్లమెంటుకు మూడుసార్లు ఎన్నికలు జరిగితే రెండుసార్లు కాంగ్రెస్, ఒక్కసారి బీఆర్ఎస్ గెలిచిందన్నారు. రెండుసార్లు కాంగ్రెస్ గెలిస్తే ఇద్దరు అన్నదమ్ములే పరిపాలన చేశారన్నారు. వారి పరిపాలనలో భువనగిరి ఏం అభివృద్ధి చెందిందో వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఒకసారి ఎంపీగా పని చేసిన బూర నర్సయ్య గౌడ్ నియోజకవర్గానికి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలన్నారు.ఎన్నికలంటే డబ్బు,మద్యంకాదని,డబ్బు రాజకీయాలను ఓడించాలన్నారు. సమస్త కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడింది ఎర్రజెండా అని, ఆ జెండా పట్టుకుని పోటీ చేస్తున్న తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సింగారపు రమేష్, జిల్లాకమిటీ సభ్యులు పోత్కనూరి ఉపేందర్, మండల నాయకులు బొట్ల బాబు,శాఖ కార్యదర్శి బోళ్ల శ్రీరాములు, బి.మమత, సాగర్, రాజు పాల్గొన్నారు.

- మాయమాటలు చెప్పే బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను నమ్మొద్దు : సీపీఎం రాష్ట్ర నాయకులు శ్రీకాంత్



ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

లోక్‌సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని వరంగల్-15 (ఎస్సీ) పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ సూచించారు. శనివారం పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని జనగామ అసెంబ్లీ సెగ్మెంట్‌ను జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ సందర్శించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, కంట్రోల్ రూమ్, 1950 కాల్ సెంటర్ నిర్వహణ పనితీరును జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, ఉప రిటర్నింగ్ అధికారి (భువనగిరి), అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్‌లతో కలిసి జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియా సెంటర్‌ను సందర్శించి, మీడియా మానిటరింగ్ సర్టిఫికెట్ కమిటీకి సంబంధించిన పెయిడ్ న్యూస్ వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే సోషల్ మీడియా ద్వారా వస్తున్న ఫిర్యాదులపై ఆరా తీశారు. పత్రికల్లో వస్తున్న వార్తలను, టీవీల్లో వస్తున్న వార్తలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. అనంతరం కంట్రోల్ రూమ్‌ను సందర్శించి, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్, వీడియో సర్వేలెన్స్ టీం, స్టాటిక్ సర్వేలెన్స్ టీంల పనితీరును సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించారు. సీ-విజిల్‌కు సంబంధించిన ఫిర్యాదుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.1950 కాల్ సెంటర్‌ను సందర్శించి రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ మేరకు నమోదైన కాల్స్ అన్నింటినీ పర్యవేక్షించి, వచ్చే ప్రతి కాల్‌కు తక్షణం స్పందించాలని, ఎటువంటి నిర్లక్ష్యం తగదని సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల వారీగా చెక్ పోస్టులు (3) ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు, అదే విధంగా వీడియో సర్వేలెన్స్ టీమ్‌లు జీపీఎస్ ద్వారా మానిటరింగ్ చేస్తున్నట్లు జనరల్ అబ్జర్వర్‌కు ఎన్నికల అధికారి, కలెక్టర్ వివరించారు. ఈ పరిశీలనలో డిపిఆర్ఓ శ్రీనివాసరావు, ఈడీఎం దుర్గారావు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి...

స్టేషన్‌ఘనపూర్ : మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలను ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు లోబడి అందరూ పనిచేసి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఎంపీ ఎన్నికల అబ్జర్వర్ బండారి స్వాగత్ రన్వీర్ చంద్, ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం స్టేషన్ ఘనపూర్‌కు విచ్చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ డీఎస్ వెంకన్న, పలువురు అధికారులతో ఈవీఎంలు భద్రపరచిన గదులను పరిశీలించారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని, ఎక్కడ కూడా ప్రలోభాలు లేకుండా చూడాలని, ఒకవేళ ఏమైనా ఫిర్యాదులు వస్తే వెంటనే రాష్ట్ర ఎన్నికల అధికారికి నివేదించాలన్నారు. మండల పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక నిఘా తప్పనిసరి అన్నారు. ఎన్నికలలో నిబంధన మేరకు నడుచుకోవాలని ఎవరైనా ఎన్నికల నియమ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి డీఎస్ వెంకన్న, ప్రత్యేక ఎన్నికల అధికారులు, ఏసీపీ భీం శర్మ, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆదరణ పొందిన పార్టీ బీఆర్ఎస్

- కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు
- జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-జనగామ

అత్యంత తక్కువ కాలంలోనే ప్రజా ఆదరణ పొందిన పార్టీ బీఆర్ఎస్ అని ఆ పార్టీ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం జనగామ సమీపంలో బీఆర్ఎస్ పార్టీ 23వఆవిర్భావం దినోత్సవం సందర్భంగా యశ్వంతపూర్ పార్టీ కార్యాలయంలో మాజీ ఉపముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్యతో కలిసి పార్టీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోనే తెలంగాణ ప్రాంతంలో ఎన్నడూలేని అభివృద్ధి జరిగిందన్నారు. అనేక ప్రాజెక్టులు నిర్మించుకొని ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు.కార్యకర్తలే పార్టీకి పటుకొమ్మలని అన్నారు. అనేక ఉద్యమాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. అధినేత కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం రైతులకు ఉచితకరెంటు,మహిళలకు వృద్ధులకు వివిధ రకాల పెన్షన్లు, రైతుబంధు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తదితర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పి.జమున, రైతు సమన్వయ కమిటీ జిల్లా మాజీ కోఆర్డినేటర్ ఎర్రి రమణారెడ్డి,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గద్దల నర్సింగరావు, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బి.సిద్ధి లింగం, నాయకులు విజయ్ కుమార్, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

పల్లగుట్టలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

చిల్పూర్ మండలంలోని పల్లగుట్ట గ్రామంలో సేనర్జియా గ్రూప్ నిర్వాహ కులు బ్రదర్ జీడీ జాన్, డాక్టర్ చిత్ర సుమన్ ఆధ్వర్యంలో మెడికేర్ హాస్పిటల్ సహకారంతో శనివారం ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం ఏర్పాటు చేశా రు. ఈ శిబిరాన్ని చిల్పూర్ గుట్ట దేవస్థాన మాజీ చైర్మన్ పోట్లపల్లి శ్రీధర్ రావు ప్రారంభించి, మెడికేర్ హాస్పిటల్ అందిస్తున్న వైద్య సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సేనర్జియా గ్రూప్ సేవలను ప్రోత్సాహిస్తూ రూ . 5వేల విరా ళం కూడా అందించారు. రక్తదానం చేసినవారికి అభినందన పత్రం బహుకరిం చారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉచితంగా బీపీ, షుగర్, కంటి పరీక్షలు చేయించుకొన్నారు. ప్రజలకు ఆరోగ్య సలహాలు, సూచనలు చేసి ఉచి తంగా మందులు అందించారు. మెడికేర్ హాస్పిటల్ ఎల్లప్పుడు కార్పొరేట్ వైద్యాన్ని సైతం అతి సామాన్యులకు అతి తక్కువలో అందించుటకు ముందుంటామ ని హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు.ఈకార్యక్రమంలో డాక్టర్ రాము, డాక్టర్ సురేష్, గ్రామ కార్యదర్శి బాబు నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు కొ య్యడ శోభారాణి, రత్నాకర్ రెడ్డి, వేల్పుల గట్టేష్, బత్తిని శ్రీను, మర్రి శ్రీధర్, శ్యా మ్ సుందర్ రెడ్డి, జీడీ ఆనందం, వెంకట్రాజం, అశోక్ పాల్, గుర్రపు యేసు, పెండ్యాల రాజన్న, మార్కెటింగ్ టీమ్ సాయిరాం, విజయ్, వినయ్, సందీప్, ఆశ కార్యకర్తలు, సేనర్జియా గ్రూప్ సభ్యులు మహేందర్, ఉపేందర్, మోహన్, ఆంటోనీ, టిల్లు, తరుణ్, అనూప్, తదితరులు పాల్గొన్నారు.





రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థికి సుతారి మేస్త్రిల సన్మానం

నవతెలంగాణ-గార్ల

ఇంటర్ ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన సుతారి మేస్త్రి యూసఫ్ జాని కుమారుడు ఎస్‌కె హఫీజ్ ఇంటర్ మొదటి సంవత్సరంలో 466 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించగా శనివారం స్థానిక నెహ్రూ సెంటర్‌లో సుతారి మేస్త్రిలు హఫీజ్‌ను శాలువతో ఘనంగా సన్మానించారు. స్థానిక సమతా హైస్కూల్‌లో పదవతరగతి చదివిన హఫీజ్ 9.0 గ్రేడ్‌ను సాధించారు. ఇల్లందు మైనారిటీ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న హఫీజ్ ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించి పలువురు విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని, ఇదే పట్టుదలతో మరింత స్థాయికి ఎదిగి ఉన్నతమైన ఉద్యోగం సాధించాలని పలువురు వక్తలు ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థి హఫీజ్ స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, వెంకన్న మేస్త్రి, జడ శ్రీను మేస్త్రి, రవీందర్ మేస్త్రి, కాగిత ఎల్లయ్య, బడుగుల వెంకన్న, సత్య మేస్త్రి, ఎస్‌కె మౌలానా, వీరయ్య మేస్త్రి, నాగరాజు, శ్రీను, యూటీఎఫ్ మండలాధ్యక్షులు మాచర్ల సుందర్ కుమార్, జిల్లా నాయకులు జి. భద్రు నాయక్, సుతారి కూలీలు తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ-గార్ల

పెద్దకిష్టాపురం గ్రామపంచాయతీ అంజనాపురం గ్రామంలోని గుడి సెంటర్ బజార్‌లో గత కొంత కాలంగా మిషన్ భగీరథ నీరు సరిపడక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు. అంజనాపురం గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించాలని న్యూ డెమోక్రసీ అధ్వర్యంలో మహిళలు, గ్రామస్థులు ఖాళీ బిందెలతో శనివారం ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో తాగునీరు సరిపడక గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కనీసం ఈ బజార్‌లో మరమ్మత్తులకు గురైన చేతి పంపుకు మరమ్మత్తులు చేయించకపోవడంతో సుదూర ప్రాంతాలకువెళ్లి మంచినీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు రోజుల క్రితం వీచిన గాలి దుమారం వలన స్థంభానికి ఉన్న తీగలు తెగిపోయి ఉన్నప్పటికీ విద్యుత్ అధికారులు పట్టించుకోవడంలేదని తక్షణం విద్యుత్ తీగలను సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామస్థల ఆందోళన పై స్పందించిన ఎఈ వసుంధర అంజనాపురం గ్రామానికి చేరుకొని గ్రామానికి యుద్ధప్రతిపాదికన గేట్‌వాల్ ఏర్పాటు చేశారు. ఇటీవల వర్షం కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగడంతో పంచాయితీ నుండి అందిస్తున్న నీటి సరాఫరాలో అంతరాయం కలిగిందని అ సమస్యను పరిష్కరిస్తామని ఎఈ వసుంధర తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బి.మంగీలాల్, చిన్న, బాబు సింగ్, రవి, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-గార్ల

బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహ ప్రాంగణంలో ఉన్న గద్దెపై గులాబీ జెండాను అ పార్టీ మండలాధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా ఎన్నో త్యాగాలు, ఎన్నో ఆత్మ బలిదానాలతో బీఆర్ఎస్ పార్టీ ఏర్పడిందని చెప్పారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు.అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు చూసి పార్టీ శ్రేణులు అధైర్యపడకుండా రానున్న పార్లమెంట్ ఎన్నికలలో గులాబీ పార్టీ గెలుపునకు కృషి చేసి పార్టీకి పూర్వవైభవాన్ని తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, జి.గణేష్, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, పాషా, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-మహబూబాబాద్

బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు శనివారం మహబూబాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి తెలంగాణ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, మండలాధ్యక్షులు తెల్ల శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మర్నేని వెంకన్న, బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, గద్దె రవి, గోగుల రాజు, ముత్యం వెంకన్న గౌడ్, జెడ్పీ కో ఆప్షన్ మహబూబ్ పాషా, బానోత్ రవి కుమార్, ఎడ్ల వేణు మాధవ్, జెర్రిపోతుల వెంకన్న, ఎండి ఫారీద్, పొన్నాల యుగేందర్, బానోత్ రాము, రవిష్, బూర్ల ప్రభాకర్, మర్నేని కిరణ్, ఆసిఫ్ అలీ, కర్పూరపు గోపి, డౌలగర్ శంకర్, తప్పెట్ల వెంకన్న, నీలేష్ రాయ్, మందుల రఘు, పుచ్చకాయల రామకృష్ణ, మడత వెంకన్న పాల్గొన్నారు.

ఇంటర్‌లో మెరిసిన వివేకవర్ధిని విద్యార్థులు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండలంలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ పూర్వ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమఫలితాలు సాధించిన విద్యార్థులను శనివారం సన్మానించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో పాఠశాలకు చెందిన చెరుకు యశ్వంత్ 466, కే.రాజు 464, ఎం.సుప్రీంతేజ్ 464, ఎం.రాహిత్య వర్షిని 463, ఐ.అశ్విని 463, బి.నందన్ 462, ఎస్.ధనలక్ష్మి 461, ఎస్.ఆదిత్య 456 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో పోతుగంటి శృతి 987, ఎస్వీఎస్ శ్రీ చరణ్ 984, బి.రక్షిత 974, కే.వెన్నెల 971లతో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

కార్మిక చట్టాలపై ఉక్కు పాదం మోపుతున్న బీజేపీని ఓడిద్దాం

- మే డే వేడుకలను జయప్రదం చేయాలని పిలుపు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కార్మికులు సాధించుకున్న చట్టాలపై ఉక్కు పాదం మోపుతున్న బీజేపీని ఓడిద్దామని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ 138వ మేడే వేడుకలను జయప్రదం చేయాలని అన్నారు. సంఘటిత, అసంఘటితరంగ కార్మికులు అనేక సంవత్సరాల నుండి వివిధ సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. కార్మిక హక్కులను, చట్టాలను అనేక పోరాటాల ద్వారా సాధించడం జరిగిందని ఆ చట్టాలను సంస్కరణ పేరుతో పాలకవర్గాలు కాలగర్భంలో కలపాలని చూస్తున్నాయని విమర్శించారు. కార్పొరేట్, పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉండే విధంగా 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి, కార్మిక చట్టాలను మార్పు చేసి కార్మికుల శ్రమను కేంద్ర ప్రభుత్వం దోపిడీ చేస్తుందన్నారు.తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్న ప్రభుత్వంలో చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల పని చేస్తున్న కాంట్రాక్ట్. ఔట్‌సోర్సింగ్, హమాలి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనంఇవ్వాలని, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం, సామాజిక భద్రత కల్పించాలని, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేయడం మానుకోవాలని, కార్మిక చట్టాలను రద్దు చేయకుండా పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్ర బీజేపీ ప్రభుత్వాన్ని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపు నిచ్చారు.

చెక్‌పోస్ట్ వద్ద రూ.80 వేలు పట్టివేత



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని భూపతిపేట చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీల్లోభాగంగా రూ. 80వేలుపట్టుకున్నట్లు ఎస్ఐ నగేష్ తెలిపారు.శనివారం వాహనాల తనిఖీలు చేపడుతుండగా చెన్నారావుపేటకు చెందిన వంశీ అనే వ్యక్తి వద్ద ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.80,000 గుర్తించి సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ తనిఖీలో సిఐ బాబురావు, ఎస్సై నగేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రూ.70,000 పట్టివేత...



నవతెలంగాణ-చిన్నగూడూరు

మండల కేంద్రంలోని ఆకేరువాగు సమీపంలో ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్సై ఝాన్సీలు తమ సిబ్బందితో చేపట్టిన వాహనాల తనిఖీలో శనివారం నగదు పట్టుబడింది. మండల కేంద్రానికి చెందిన గాడిపెల్లి సందీప్ ఎటువంటి ఆధారాలు లేకుండా తీసుకువెళుతున్న రూ.70,000 నగదు పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు.

గీత కార్మికుడికి గాయాలు



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

తాడిచెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు అయిన సంఘటన మండలంలోని గుర్తూరు గ్రామంలో జరిగింది.గ్రామానికి చెందిన ఉమ్మగాని వెంకన్న వృత్తిలో భాగంగా ప్రతిరోజు మాదిరిగానే తాటిచెట్టు ఎక్కుతుండగా తాటి చెట్టుపై నుండి కిందికి దిగుతుండగా ప్రమాదవశాత్తు కింద పడిపోగా తీవ్ర గాయాలయ్యాయి. చుట్టుపక్కల వారు గుర్తించి తొర్రూర్‌లోని ప్రైవేట్ హాస్పిటల్‌కి తరలించారు.

విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి



నవతెలంగాణ-చిన్న గూడూరు

విద్యుత్ షాక్‌తో పాడి గేదే మృతి చెందిన ఘటన చిన్నగూడూరు మండలంలోని జయ్యారం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రైతు నాగబోయిన సోమయ్య గేదే పశుగ్రాసం కోసం వెళ్లే క్రమంలో విద్యుత్ వైరుతాకి అక్కడికక్కడే మృతిచెందింది. గేదే విలువ సుమారుగా రూ. 70,000 ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలనిసాంబయ్య కోరుతున్నారు.

హరితహారం చెట్లు అగ్నికి ఆహుతి..?



నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని జాతీయ రహదారులపై ఉన్న హరితహారం చెట్లు అగ్నికి ఆహుతి అవుతున్న పరిస్థితి నెలకొంది. మరిపెడ మండలం స్టేజితండా గ్రామపంచాయతీ పరిధిలో 563ఖమ్మం-వరంగల్ వెళ్లే జాతీయ ప్రధాన రహదారి పక్కన ఉన్న చెట్లు శనివారం హరితహారం చెట్లు మంటలో మాడుతున్నాయి. గుర్తుతెలియని వ్యక్తు చెత్తకు నిప్పు పెట్టగా చెట్లు మాడిమసి అవుతున్నాయి. ఇంత జరుగుతున్న హరితహారం చెట్లను రక్షించే నాథుడే లేరని విమర్శలు వస్తున్నాయి, అగ్నిమాపక సిబ్బంది కన్నెత్తి చూడటం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామపంచాయతీ సిబ్బంది అధికారులు సైతం పట్టించుకోకపోవడంపై గ్రామ ప్రజలు వారిపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి చెట్లను రక్షించాలని గ్రామ ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.

సికిల్ సెల్ ఎనీమియాపై అవగాహన కల్పించాలి : డీఎంహెచ్‌వో కళావతి



నవతెలంగాణ-మహబూబాబాద్

సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాలని డిఎం అండ్ హెచ్‌ఓ కళావతి భాయి అధికారులకు సూచించారు. శనివారం ఐడిఓసిలోని వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.కళావతి భాయి సికిల్‌సెల్ ఎనీమియా వ్యాధిపై జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు, సూపర్వైజర్లకు, సిబ్బందికి ఒకరోజు అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ సికిల్‌సెల్ ఎనీమియాపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఈ వ్యాధి లక్షణాలు ముఖ్యంగా చేతులు కాళ్ల నొప్పితో కూడిన వాపు, రక్తహీనత, కీళ్ళకు రక్తప్రసరణ అడ్డుకోవడం ద్వారా నొప్పి వస్తుంది, ఎముకలలో కొన్ని గంటలు దీర్ఘకాలిక నొప్పి కీళ్ల నష్టం, అల్సర్లు సంభవిస్తాయని, ఇది జన్యు సంబంధిత దీర్ఘకాలిక వ్యాధి. కుటుంబ సభ్యులలోని ఒకరి నుంచి ఇంకొకరికి వస్తుందని తెలిపారు. ఈ వ్యాధికి పూర్తి చికిత్స లేదని, సికిల్‌సెల్ క్యారియర్లను గుర్తించి వారి మధ్య వివాహాలను నిరోధించడం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చునని, సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ క్యాంపులను 0 నుంచి 40 సంవత్సరాల లోపు ప్రజలందరికీ త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అంబరీష,డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ శ్రవణ్ కుమార్, ఆరోగ్య బోధకులు మహేందర్ రెడ్డి, గీత, డిపిఒ రుక్మోద్దీన్, డిడిఎం రాజకుమార్, డిఇఒ ఉమాకర్, వైద్యాధికారులు, సూపర్వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల పరిరక్షణ, రాజ్యాంగ రక్షణకై బీజేపీని ఓడించాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వంగూరి రాములు పిలుపు



నవతెలంగాణ-మహబూబాబాద్

గత పది సంవత్సరాల కాలంలో కార్మిక హక్కులను కాలరాస్తూ, రాజ్యాంగాన్ని ధ్వంసం చేసిన బీజేపీని కార్మిక హక్కుల పరిరక్షణ, రాజ్యాంగ రక్షణ కోసం పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు పిలుపు నిచ్చారు. శనివారం సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జగన్నాథం భవనంలో పార్లమెంట్ ఎన్నికలు-కార్మిక వర్గం కర్తవ్యం అనే అంశంపై సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అధ్యక్షతన జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య వక్తగా పాల్గొన్న రాములు మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంలో బీజేపీ పాలన మొత్తం బడా సంపన్నుల సేవలో సాగిందని విమర్శించారు. రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీ ఎంపీలు, మంత్రులు బహిరంగంగా ప్రకటించడం చూస్తుంటే దేశంలో ప్రజాస్వామ్యం నియంతృత్వంగా మారుతుందన్నారు. అనేక త్యాగాలతో కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్చి బీజేపీ కాలరాసిందని తెలిపారు.రాజ్యాంగాన్ని, రాజ్యాంగ సంస్థలను ధ్వంసం చేసిందని, ప్రజాస్వామిక హక్కులను హరించిందని వివరించారు. మతం పేరుతో బిజెపి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక దోపిడికి పాల్పడిందని బీజేపీని ఓడించకపోతే దేశం పెను ప్రమాదంలోకి నెట్టబడుతుందన్నారు. హమాలీ, మోటార్, స్ట్రీట్ వెండర్స్ తదితర అసంఘటిత రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయలేదని, స్కీం వర్కర్లని కార్మికులుగా గుర్తించలేదని, కనీస వేతనాలు అమలు చేయలేదని బీజేపీ ఓటమే లక్ష్యంగా కార్మిక వర్గం పనిచేయాలని పిలుపునిచ్చారు.

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ మాట్లాడుతూ మహబుబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో బీజేపీని ఓడించాలని, కాంగ్రెస్‌ని గెలిపించాలని కార్మికుల్లో కరపత్రాలు, బుక్‌లెట్స్, సదస్సులు, జనరల్ బాడీల రూపాల్లో విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. మే ఒకటిన మేడేని ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ సదస్సులో సీఐటీయూ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, దారా స్నేహబిందు, గూగులోత్ సరోజ, తాడబోయిన శ్రీశైలం, పోతుగంటి మల్లయ్య,జిల్లా నాయకులు తోట శ్రీనివాస్, జల్లే జయరాజు, బెస్త సంపూర్ణ, తోట పుష్ప, వెన్ను మోహన్, శ్రీనివాస్, వీరన్న, ఆజాద్, సంధ్య, ఆండాలు, సలీమా, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీతోనే దేశం అభివృద్ధి

- మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్
- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు

కాబోయే ప్రధాని రాహుల్ గాంధీతోనే దేశం అభివృద్ధి చెందుతుందని మాజీ కేంద్రమంత్రి ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదెల యాదవ రెడ్డి మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని సత్యపాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ హెచ్. వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి కాస్మ లక్ష్మారెడ్డితో కలిసి శనివారం మేషరాజుపల్లి గ్రామంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్‌ను గెలిపించాలని శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీల వద్దకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకుని మాట్లాడారు. మా గ్రామానికి చెరులోనికి నీరు రావడానికి ఎస్ఆర్ఎస్పీ కాల్వ ద్వారా మా గ్రామ చెరువు నింపాలని, మా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్, ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ స్పందించి ఈ సమస్యను త్వరలోనే పరిష్కరించి మీకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ హయంలోనే దేశం అభివృద్ధి అన్ని రంగాలుగా అభివృద్ధి చెందిందని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో కూడా ఇటీవల జరిగిన ఎన్నికల్లో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవబోతున్నారని, రాహుల్ గాంధీ దేశ ప్రధాని కాబోతున్నారని అన్నారు. మన ప్రాంత నాయకుడు ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయకుని గెలిపించుకునే బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అన్ని గ్యారెంటీలు అమలు చేస్తుందని, త్వరలోనే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తుందని, చదువుకున్న యువతకు ఒక లక్ష రూపాయలు త్వరలోనే ఇవ్వబోతున్నామని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు 400 రూపాయలను కట్టించేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ గెలిపించేందుకు కృషి చేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో నాయకులు మండలాధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, కుమ్మరికుంట్ల మౌనేందర్,గ్రామాధ్యక్షుడు వెలిశాల దేవేందర్ రావు, కూరపాటి వెంకటేశ్వర్లు, దేగల వెంకన్న దేశగాని బలరాం, జిలాని, ఎర్రబెల్లి మురళీధర్ రావు, వెల్తురు ఐలయ్య, టైలర్ వెంకన్న, పట్నంశెట్టి నాగరాజు, జిలకర యాదగిరి, బాలాజీ నాయక్, సలగు పూర్ణచందర్, వరిపల్లి పూర్ణచందర్‌తో పాటు వివిధ గ్రామ, మండల, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

హస్తంతోనే దేశంలో మార్పు సాధ్యం...

కేసముద్రం రూరల్ : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసముద్రం మండల కేంద్రంలోని లక్ష్మి సాయి గార్డెన్లో మండలాధ్యక్షులు అల్లం నాగేశ్వర రావు అధ్యక్షతన శనివారం కార్యకర్తల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ మాట్లాడుతూ ప్రచారం చేసి హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం అని అన్నారు. ప్రజల దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతీ పేద కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుబాటులోకి వస్తాయి అన్నారు. జాతీయ ఉపాధి హామీ కూలీలకు రోజు వారి వేతనం రూ.400 ఇస్తామని, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతీ కార్యకర్త, నాయకుడు కష్టపడి పనిచేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గం నుండి ఎంపీ అభ్యర్థిగా బలరాం నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించి సోనియాగాంధీ, రేవంత్ రెడ్డి,రాహుల్ గాంధీలకు బహుమానంగా ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్రా రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు గూగులోతు దస్రునాయక్, మహిళా విభాగం అధ్యక్షులు నూనావత్ రాధా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంట సంజీవరెడ్డి, బండారు దయాకర్, తండా వెంకటేశ్వర్లు, కదిరి సురేందర్, వోలం రమేష్, నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, ఎన్ఎస్‌యుఐ నాయకులు పెరమాండ్ల చరణ్ గౌడ్, యూత్ విభాగం నాయకులు గంధసిరి శ్రావణ్ గౌడ్, మాజీ సర్పంచ్లు బట్టు శ్రీనివాస్, అల్లం రమ, ఎంపీటీసీ గుగులోతు సునీత, ఉద్యమ నాయకులు చాగంటి కిషన్, రఫీ ఖాన్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



గ్రామాల్లో కాంగ్రెస్ విస్తృత ప్రచారం...

గూడూరు : మండలంలోని సీతానగరం, భూపతిపేట గ్రామాల్లో కాంగ్రెస్ మండలాధ్యక్షులు చిట్ల వెంకన్న ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం శనివారం చేపట్టారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ఇంటింటి తిరుగుతూ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారత దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రమేష్ చందర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, గూడూరు మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, గూడూరు మండలం యూత్ అధ్యక్షుడు బొల్లికొండ మధు, జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు చంటీ స్వామి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎడ్ల నరేష్ రెడ్డి, జిల్లా నాయకులు రమణరెడ్డి, మండల నాయకులు బోయినపల్లి సతీష్ రావు, పూజారి శంకర్, చీకటి శ్రీనివాస్, వేము కృష్ణ రెడ్డి, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ దారావత్ కిషన్, ఎస్సీసెల్ అధ్యక్షులు ముత్యం లక్ష్మీ నారాయణ, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, సుందర్, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు పారదర్శకంగా నిర్వహించాలి

- ఎన్నికల పరిశీలకులు రచిత్ రాజ్



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికలలోని (7) అసెంబ్లీ సెగ్మెంట్‌లలో ఎటువంటి లోటుపాట్లు అవాంతరాలు, పెండింగ్ లేకుండా ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని ఎన్నికల పరిశీలకులు రచిత్ రాజ్ అధికారులకు సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన ఎన్నికల అబ్జర్వర్లు రచిత్ రాజ్, చరణ్ జీత్ సింగ్, ఉమాకాంత ధృపాటీ, మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్‌తో కలిసి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్స్ ఎఆర్ఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్లమెంట్ పరిధిలోనిఆయా అసెంబ్లీ నియోజకవర్గాల సహాయరిటర్నింగ్ అధికారులు తమ తమ నియోజక వర్గాల పోలింగ్ కేంద్రాల వివరాలు, మౌలిక సదుపాయాలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వివరాలు, హెూమ్ ఓటింగ్, 12డి ఫారాల వివరాలు, సువిధ, సీ విజిల్, 1950 కాల్సెంటర్ కంప్లైంట్స్, డిస్పోస్, బందోబస్తు, నగదు, మద్యం, జప్తుల వివరాలపై అబ్జర్వర్లకు వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ రచిత్ రాజ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా అధికారులు, సిబ్బంది ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికలకు సంబంధించిన ప్రతి నివేదికలను,వివరాలను పూర్తి పారదర్శకంగా, ఖచ్చితత్వంతో ఉండేలా చూసుకోవాలని,నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. పోలీస్ అబ్జర్వర్ చరణ్ జిత్ సింగ్ మాట్లాడుతూ సీ.విజిల్‌లో ఏవైనా ఫిర్యాదులు పెండింగులో ఉంటే వాటిని త్వరితగతిన పరిష్కరించాలని, పోలింగ్ కేంద్రాలకు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలకు,చెక్‌పోస్ట్‌ల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.వ్యయ పరిశీలకులు ఉమాకాంత ధృపాటీ మాట్లాడుతూ ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి సిబ్బంది చెక్‌పోస్టులలో ఎన్నికల కమిషన్ ఆదేశాలకనుగుణంగా పనిచేయాలని, చెక్‌పోస్ట్ కేంద్రాల వద్ద వేసవికాలం దృష్ట్యా సరిపడా వాటర్, కుర్చీలు ఉండేలా చూసుకోవాలని, జప్తు చేసిన వాటి వివరాలను, నివేదికలను ఎప్పటికప్పుడు అందజేయాలని అన్నారు.అనంతరం రిటర్నింగ్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన అన్ని చర్యలు చేపట్టామని, పోలింగ్ కేంద్రాలలో మౌలిక అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక అధికారులతో అన్ని పనులు పూర్తి చేశామని, ఓటరు శాతం పెంపునకు నియోజకవర్గాల వారీగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలైన స్వీప్ రన్, రంగోళీ, ఓటరు ప్రచార రథం,18 సంవత్సరాలు నిండిన యువత ఓటు హక్కు వినియోగించుకునేందుకు వినూత్న అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,ఇతర నియోజకవర్గ జిల్లాల కలెక్టర్లు, పోలీస్‌అధికారులతో సమన్వయం చేసుకొని చెక్‌పోస్టులలో, పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు చిత్రా మిశ్రా, ప్రతీక్ జైన్, లెనిన్ వత్సల్ టొప్పో, శ్రీజ,ఎం.డేవిడ్, ఆర్డీఓ లు,అదనపు ఎస్పీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ పాలనకు చరమగీతం పాడాలి

- కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్‌కు సీపీఎం సంపూర్ణ మద్దతు
- మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్

నవతెలంగాణ-గార్ల

సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాలతో మేరకు మానుకోట పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌కు సీపీఎం సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక మంగపతిరావు భవనంలో ఇమ్మడి గోవింద్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. పదేండ్ల బీజేపీ పాలనలో బహుళ జాతి కంపెనీలు, కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెట్టి రైతులు, కార్మికులు, సామాన్యులను మోడీ విస్మరించారని మండిపడ్డారు. కేంద్రంలో అధికారంలోకి రాకముందు నల్లధనం వెలికితీసి ప్రతి జనధన్ ఖాతాల ద్వారా ఒక్కరి ఎకౌంటులలో పదిహేను లక్షల రూపాయలు జమ చేస్తామని ప్రజలను, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేసి ఇప్పుడు మరలా హామీలను ఇస్తున్న బీజేపీనినమ్మే పరిస్థితులలో ప్రజలు లేరని అన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కరించని, నిత్యావసర వస్తువులు, ఇంధన ధరలు అదుపు చేయని, నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించని బీజేపీ పాలనకు రానున్న పార్లమెంట్ ఎన్నికలలో చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఎంపిగా పోటీ చేస్తున్న బలరాం నాయక్ గెలుపునకు సీపీఎం అన్ని గ్రామ శాఖలు క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి గెలుపునకు అహర్నిశలు కృషి చేయాలని సూచించారు.ఎన్నికల కోడ్ నిబంధనలను అనుసరించి ఆయా గ్రామాలలో మేడే ఉత్సవాలను ఘనంగా జరిపి ఎర్రజెండాలను ఎగురవేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ సమావేశంలో మండల నాయకులు కె.ఈశ్వర్‌లింగం,విపి.వెంకటేశ్వర్లు, యం.నాగమణి, అంబటి వీరాస్వామి, బి.లోకేశ్వరావు, బి.ఉపేందర్ రెడ్డి, సిహెచ్. ఎల్లయ్య, వి.మోహన్, ఎ.రామకృష్ణ, జి.వీరభద్రం, కె.రామకృష్ణ, డివైఎఫ్ఐ నాయకులు వి.కొండయ్య, జి.అశోక్, వీరన్న, సర్వన్ తదితరులు పాల్గొన్నారు.

సురక్షిత గ్రామంగా తీర్చిదిద్దాలి : మంజుల

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని బురహాన్‌పురం గ్రామన్ని సురక్షితమైన ఆదర్శవంత గ్రామంగా అభివృద్ధి కావడానికి ప్రజలందరూ సహకరించాలని పంచాయతీ కార్యదర్శి శేర్ల మంజుల అన్నారు.శనివారం గ్రామంలో ఎఫ్ఎంఎం, ఎస్ఎస్ ఆధ్వర్యంలో సేవ్ విలేజ్ ప్రోగ్రాం అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎఫ్ఎంఎం, ఎస్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ నిరుడి శిరీష పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పంచాయతీ కార్యదర్శి మంజుల మాట్లాడుతూ మహిళలకు సమస్యలు లేని సురక్షిత గ్రామంగా ఈ గ్రామం ఎదగాలని ఆమె సూచించారు. మహిళలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, దాడులు, దౌర్జన్యాలు, జరగకుండా గ్రామస్తుల సహకారం అందించాలని, మానవ అక్రమ రవాణాను అరికట్టాలని, బాల్య వివాహాలను నిర్మూలించాలని ఫీల్డ్ కోఆర్డినేటర్ శిరీష కోరారు. మహిళల కృషితో బురహాన్‌పురం గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఆ విధంగా గ్రామాభివృద్ధికి పనిచేయాలన్నారు. ప్రజలందరూ కట్టుబడి ఉండాలని కోరుతూ వారితో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు అమృత, శాంత, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన మనోజ్ రెడ్డి



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును శనివారం ఆ పార్టీ నియోజక వర్గ కో ఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజక వర్గంలో పార్టీ స్థితిగతులపై కేటీఆర్ అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉండని పశువైద్యాధికారిణి..!?



నవతెలంగాణ-చిన్నగూడూరు

స్థానిక మండల కేంద్రంలో పశువైద్యాధికారిణి, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఆసుపత్రికి తాళం వేసిఉంది. మూగజీవులు మనం ఎంతో ఇష్టపడి పెంచుకుంటున్న పెట్స్ అనారోగ్యం పాలైతే వెటర్నరీ వైద్యులు మాత్రమే వాటి బాధను అర్థం చేసుకోగలరు. వాటికి సత్వరం చికిత్స అందించి నయం చేయగలరు. అందుకోసం ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు వేచించి ప్రతి మండలం లేదా పెద్ద గ్రామంలో పశువైద్యశాలలు ఏర్పాటు చేసి నిపుణులైన పశు వైద్యులను నియమించింది. వీరు పశువులకు వైద్యం చేయాల్సింది. చిన్నగూడూరు మండలం కేంద్రంలో పశు వైద్యాధికారిణీ మాత్రం ఉదయం 9 గంటలకు వచ్చి 11:30 దాటక ముందే తాళం వేసి వెళ్ళిపోతున్నారు. మామూలుగా ఇక్కడ వైద్యం అటెండర్‌తో చేయిస్తారు కానీ వైద్యురాలు మాత్రం అందుబాటులో ఉండరు అని మండల ప్రజలు వాపోతున్నారు. మండల కేంద్రానికి నిత్యం చుట్టుపక్కల గ్రామాలు, తండాల నుంచి అనేకమంది రైతులు పశువులను తీసుకొస్తారు. పశు వైద్యాధికారి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతూ వెనుతిరిగిపోతున్నారు. రైతులు ఇప్పటికైనా పశువైద్య శాఖ ఉన్నతాధికారులు స్పందించి వైద్యాధికారినిపై చర్యలు తీసుకోవాలని ప్రజలుకోరుతున్నారు. పశువైద్యాధికారిని వివరణ కోరగా... ఉదయం తొమ్మిది గంటలకు వచ్చాను మహబూబాబాద్‌లో మీటింగ్ ఉండడంతో వెళ్లవలసి వచ్చిందని చెప్పుకొచ్చారు.

పశువైద్యాధికారిపై చర్య తీసుకోవాలి : ఎడ్ల మల్లయ్య



పశువైద్యాధికారిణి నిర్లక్ష్యం కారణంగా మూగజీవాలు ఇబ్బందులు పడడమేగాక మృత్యువాత పడుతున్నాయని, ఈ వ్యవహారం పట్ల ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఎడ్ల మల్లయ్య డిమాండ్ చేశారు.

ఇంటర్ ఫలితాల్లో సిద్ధార్థ విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-తొర్రూరు

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్న సిద్ధార్థ హై స్కూల్‌కు చెందిన పలువురు పూర్వ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాల సత్తచాటారు. సిద్ధార్థ పాఠశాల పూర్వ విద్యార్థిని మెరుగు తేజస్విని ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు 467 మార్పులతో స్టేట్ 3వ ర్యాంకు, తునికి వర్ష ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు 461 మార్కులతో స్టేట్ 5వ ర్యాంకు సాధించారు. వీరితో పాటు ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాల పూర్వ విద్యార్థులను పాఠశాల చైర్మన్ ముత్తినేని సోమేశ్వరరావు, హెచ్ఎం అండ్ కరస్పాండెంట్ ముత్తినేని జయప్రకాష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

ఫిషర్‌మ్యాన్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-లింగాలఘనపురం

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ సింగపూర్ ఇందిర ఫిషర్ మాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మెట్టు సాయికుమార్ ఆదేశాల మేరకు లింగాలగణపురం మండలం ఫిషర్మెన్ అధ్యక్షులు ఊదరి సతీష్ ఆధ్వర్యంలో శనివారం మాణిక్యపురం గ్రామంలో ఫిషర్‌మెన్ కమిటీ వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టేట్ జనరల్ సెక్రెటరీ పిట్టల రాజు, మండలాధ్యక్షుడు శివ కుమార్ హాజరయ్యారు. మండల నాయకులు రాగం నారాయణ యాదవ్, మాజీ సర్పంచ్ విజయభాస్కర్, గ్రామాధ్యక్షులు చాపల రాజు, డేగల రాజు, నరసయ్య, చాపల వినయ్, చాపల సాయి, చాపల నరసయ్య డేగల ఉపేందర్, చాపల సత్తయ్య, చాపల రాములు, చాపల రాము, చాపల ఉపేందర్, చుక్క నరసయ్య, చాపల అనిల్, చింతల రాములు తదితరులు పాల్గొన్నారు.



మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలి

నవతెలంగాణ-మొగుళ్లపల్లి



ప్రభుత్వం అధికారికంగా ప్రతి నెల 30న మానవ హక్కుల దినోత్సవం నిర్వహించాలని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మంగళ పల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సునితకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో దళితుల స్థితిగతులు, నెలకొన్న సమస్యలు తెలుసుకునేందుకు అవగాహనా సదస్సులు ఏర్పాటు చేసి ప్రతి నెల 30న మానవ హక్కుల దినోత్సవం నిర్వహించాలని డిమాండ్ చేశారు. కులమతాలకు అతీతంగా సంబంధించిన అధికారులతో కుల వ్యవస్థ లేకుండా చేయడం కోసం మానవ హక్కుల దినోత్సవంతో పాటు దళితులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల భద్రయ్య, నాయకులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని నగరంపల్లి గ్రామంలో ఇటీవలె విద్యుత్‌షాక్‌తో మృతి చెందిన బాషబోయిన రాహుల్ ఇంటికి వరంగల్ జడ్పీ చైర్పర్సన్, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి శనివారం వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరా మర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుందూర్ పల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు అలగం మధూకర్ తండ్రి అలగం ఐలయ్య మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరా మర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యం

మతతత్వ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పండి

విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

రేగొండలో సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-భూపాలపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వంలోని అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మతతత్వాలను విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయాలు చేస్తుందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో బిజెపికి బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ నెల 30న భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రానున్నారని, రేగొండలో జరిగే సీఎం బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరవుతారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్ఎస్‌యుఐ, సింగరేణి కార్మికులు, రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. భూపాలపల్లి, పరకాల రెండు నియోజకవర్గాల పర్యటనలో భాగంగా రేగొండ మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి, పిసిసి సభ్యుడు చల్లూరి మధు, కాంగ్రెస్ అధికార ప్రతినిధి కాసర్ల అశోక్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు రామ్ నరసింహారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, అప్పం కిషన్, దాట్ల శ్రీనివాస్, బట్టు కరుణాకర్ పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి : ఈ నెల 30న రేగొండలో జరిగే రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయ వంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు క్యాతరాజు రమేష్, దండ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎర్రబెల్లి పున్నం చందర్‌రావు, పోలినేని రాజేశ్వరరావు, మోటె ధర్మారావు యార సంజీవరెడ్డి, మండ రవి, ఎలేటి శివారెడ్డి, గుండారపు తిరుపతి మంద స్వామి, సంపత్, గజ్జి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

చిట్యాల : వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం ఈ నెల 30న రేగొండ మండలంలో ఏర్పాటు చేసిన జనజాతర సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని జూకల్ గ్రామ శివారులో బిఎన్నార్ ఫంక్షన్‌హాల్‌లో మూడు మండలాల సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ నెల 30న రేగొండ మండలంలో జరిగే సభకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరుకానున్నట్టు తెలిపారు. సమావేశం అనంతరం మాజీ ఎంపీటీసీ గుర్రపు సునీత, మండల ఉపాధ్యక్షులు గుర్రపు తిరుపతి గౌడ్‌తో పాటు 20మంది కాంగ్రెస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే గండ్ర కాంగ్రెస్ పార్టీ కండువా ఆహ్వానించారు. కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు గూట్ల తిరుపతి, కోటగిరి సతీష్‌గౌడ్, అకుతోట కుమారస్వామి, రాష్ట్ర నాయకులు గాదర్ల అశోక్, రాంనర్సింహరెడ్డి, వరంగల్ పార్లమెంట్ ఎన్నికల నియోజకవర్గ ఇన్చార్జి మార్క విజయ్, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, మధువంశీకష్ణ రాయకోమురు దొడ్డి కిష్టయ్య టేకుమట్ల జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



బలరాంనాయక్‌ను విమర్శించే స్థాయి, అర్హత కవితకు లేదు

కవిత కుటుంబానికి రాజకీయ భిక్ష పెట్టిందే కాంగ్రెస్

మహబూబాబాద్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్

నవతెలంగాణ-ములుగు

మాలోత్ కవితకు మతిభ్రమించిమాట్లాడుతున్నారని, మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్‌ను విమర్శించే స్థాయి మాలోతు కవితకు లేదనికాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి అశోక్ హాజరై మాట్లాడారు.మలోత్ కవిత ఎంపీగా గెలిచి ములుగు నియోజకవర్గంలో తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదని, గెలిచిన నాటి నుండి ములుగు వైపు తలెత్తి చూడలేదని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలి

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆకుదారి రమేష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలని ఇండియా కూటమి అభ్యర్థి కడియం కావ్యం అధిక మెజార్టీతో గెలి పించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆకుదారి రమేష్ పిలుపు నిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన సిఐటియు సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షుడు బందు సాయిలు అధ్యక్షత వహించగా రమేష్ మాట్లాడుదారు. పార్లమెంటు ఎన్నికలలో బీజేపీ కీ తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. 10 సంవత్సరాల బీజేపీ పరిపాలన కాలంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో పాటు, కార్మికుల యొక్క కనీస రోజుకూలి 178 రూపాయలు చేస్తామనడం చాలా బాధాకరమైన విషయమన్నారు. ప్రధాని మోడీ దేశంలో,ఈ రాష్ట్రంలో కులాలు, మతాలు పేరుతో మనుషుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి పరస్పర అనుబంధాలను దూరం చేస్తున్నాడని విమర్శించారు. కార్మికులంతా ఏకమై రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీని ఓడించి మోడీకి జ్ఞానోదయం కల్పించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎండి సుభాన్, గడ్డం ప్రభాకర్, జాడి శంకర్, బౌతు రఘు, స్వర్ణలత, గోమాత, రజిత, సంపూర్ణ, పరమేష్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలి

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహణలో సన్నదత చాలా ముఖ్యమని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. శనివారం సమీకత కలెక్టర్ కార్యాలయంలోని మిని కాన్ఫరెన్స్ హాల్లో పోలింగ్ కేంద్రాల్లో చేయాల్సిన ఏర్పాట్లపై రెవెన్యూ, పంచాయతీ రాజ్, వైద్య, బిసి, ఎస్సి సంక్షేమ, మహిళ సంక్షేమ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. మే 13 న జిల్లాలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలు నిర్వహణ నేపథ్యంలో భూపాలపల్లి నియోజకవర్గంలో 317 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ జరుగనున్నదని తెలిపారు. ఎన్నికల పోలింగ్ విధులలో పాల్గొనే సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎంపీడీవోలు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందికి అల్పాహారం, భోజనం, స్నాక్స్, వసతి, తాగునీరు, మరుగు దొడ్లు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఆహార పదార్థాలు తయారులో అన్ని జాగ్రత్తలు పాటించాలని, నాణ్యత ఉండాలన్నారు. ఓటర్లను క్యూ లైన్‌లో ఎక్కువ సేపు నిలబడకుండా కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. వయోవద్ధులు, దివ్యాంగులు, బాలింతలు, గర్భిణిలు సత్వరమే ఓటు హక్కు వినియోగానికి అవకాశం కల్పించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లను పర్యవేక్షించడానికి గ్రామాలలోని గ్రామపంచాయతీ సిబ్బందికి టీ షర్టు, విజిల్స్‌ను అందించాలని, ఎన్ఎస్ఎస్, ఎన్ సీసీ లాంటి వాలంటీర్ లతో క్యూలైన్లలో చర్యలు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పోలింగ్ కేంద్రాల వద్ద అత్యవసర వైద్య సేవల కేంద్రం ఏర్పాటుతో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. మొబైల్ అంబులెన్స్ సేవలను అందుబాటులో ఉంచాలని, ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర సేవలకు బెడ్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది జరిగిన తక్షణమే స్పందించి వారికి వైద్య సేవలు అందించేలా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి 14రకాల వస్తువులతో ఒక ప్రత్యేకమైన వైద్య కిట్టును అందించాలని అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత సిబ్బందికి రవాణా సౌకర్యం కల్పనకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఓటర్లకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన పెంచేలా చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి ఆదేశించారు. మే 1,2,3 తేదీల్లో పిఓలు, ఏపీఓలు, ఓపిఓలకు రెండవ విడత శిక్షణ తరగతులు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ ప్రక్రియలో సిబ్బంది నింపాల్సిన ఫారాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పి సీఈఓ విజయలక్ష్మి, డిఆర్డీఓ నరేష్, డిపిఆర్వో శ్రీనివాస్ డిపిఓ నారాయణరావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, ఆర్డిఓ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత,

బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌బాబు

నవతెలంగాణ-వెంకటాపురం

కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి మహబూబాబాద్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవిత గెలుపు కార్యకర్తలు కషి చేయాలని ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్‌బాబు, పార్లమెంట్ అభ్యర్థి మాలోతు కవిత పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం ఆవరణలో మండల అధ్యక్షులు గంప రాంబాబు అధ్యక్షతన టీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కవిత గెలుపు కోసం కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన 6 గ్యారంటీల అమలు, వాటి వైఫల్యాల లను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ఏజెన్సీ అభివద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు చేసిన తప్పును ప్రజలు తిరిగి చేయొద్దన్నారు. ఈ సమావేశంలో డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, రామకష్ణ, సీనియర్ నాయకులు నరసింహమూర్తి, లక్ష్మీనారాయణ, రవికుమార్, అట్టం సత్యనారాయణ, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-మొగుళ్లపల్లి

బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని శనివారం మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి, జెడ్పీ చైర్మన్ గండ్ర జ్యోతిలు ప్రారంభించారు. అనంతరం పార్టీ కార్యాలయ ఆవరణలో గులాబీ జెండా ఎగురవేసి బీఆర్ఎస్ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మే13 న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, హన్మకొండ జిల్లా జడ్పీ చైర్మన్,2001 పార్టీ స్థాపించిన నాటి నుండి కేసీఆర్ బాటలో నడుస్తూ, తెలంగాణ సాధనలో ఉద్యమించిన వ్యక్తి డాక్టర్ సుధీర్‌కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస మండలపార్టీ అధ్యక్షులు బలుగూరి తిరుపతిరావు, జెడ్పీటీసీ జోరుక సదయ్య, చిట్యాల మాజీ మార్కెట్ చైర్మన్ కొడారి రమేష్, ఏఎంసి డైరెక్టర్ వెంకట్రావు, మాజీ సర్పంచ్‌లు చదువు అన్నారెడ్డి, గాలి చంద్రమౌళి, నాయకులు బెల్లంకొండ శ్యాంసుందర్ రెడ్డి, నరహరి వెంకట్ రెడ్డి,బి అర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలి

నేర విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు

ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తు చేపట్టాలి

నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలి

భాదితులకు న్యాయం చేకూర్చాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి



పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. శనివారం జిల్లా పోలిసు కార్యాలయంలో జిల్లా పరిధిలోని డీఎస్పీలు, సిఐ లు, ఎస్సై లతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంత గ్రామాల్లోని ప్రజలు నిర్భయంగా ఓటు వేసే వాతావరణం కల్పించాలని, ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు కషి చేయాలని సూచించారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని పేర్కొన్నారు. అలాగే లాంగ్ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కషి చేయాలన్నారు. నేర విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని ఎస్పి తెలిపారు. ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా కషి చేసి, భాదితులకు న్యాయం చేకూర్చాలని, గంజాయి లాంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారితో పాటు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. జూదం, బెట్టింగు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఆయా వ్యక్తులపై చట్ట ప్రకారం కేసుల నమోదు చేయాలని తెలిపారు. సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసుకుని వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో భూపాలపల్లి, కాటారం, వర్టికల్, సైబర్ క్రైం డీఎస్పీలు సంపత్‌రావు, రామ్మోహన్‌రెడ్డి నారాయణనాయక్, సుభాష్‌బాబు, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



జర్నలిస్టుల సేవలు అభినందనీయం

చిట్యాల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్ర ఏర్పాటు

ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్తెన్న

నవతెలంగాణ-చిట్యాల

జర్నలిస్టు వత్తిలో కొనసాగుతూ ఎంతో మంది ప్రజాసేవకు అంకితమై నిస్వార్థంగా పని చేస్తూ అకాల మరణం పొందిన సీనియర్ జర్నలిస్టులు క్రీస్తు శేషులు స్వర్గీయ కొత్తూరు రామ్‌రెడ్డి, మాసు రాజన్న జ్ఞాపకార్థంగా చిట్యాల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కొత్తపల్లి రామచంద్రమూర్తి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి సమయంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు జర్నలిస్టు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సేవలు మరువ లేనివని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాదర్ల అశోక్, జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్‌రెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుండెకారి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీకష్ణ, ప్రెస్‌క్లబ్ సీనియర్ జర్నలిస్ట్ చింతల రమేష్, శంగారపు రంగాచారి ఉపాధ్యక్షులు కాట్రేవుల ఐలయ్య, ప్రధాన కార్యదర్శి చింతల మహేందర్, జర్నలిస్టులు రవితేజ, శ్రీనివాస్, ధనుంజయ, ఆకుల హరీష్, మహేందర్, రాజశేఖర్, సత్యనారాయణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



హాజరుశాతం లేని కార్మికులకు కౌన్సెలింగ్

నవతెలంగాణ-గణపురం

గణపురంలో సింగరేణి కేటీకే 8ఇంక్లైన్ గనిలో తక్కువ హాజరు ఉన్న గైర్హాజరు అయిన ఉద్యోగులకు శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు గైర్హాజరు. ఈ కార్యక్రమంలో మేనేజర్ భానుప్రసాద్, వెల్ఫేర్ ఆఫీసర్ సాయి కృష్ణ, ఓఎస్ కిరణ్, పిట్ సెక్రటరీలు శంకర్, రాజేష్ పాల్గొని ఉద్యోగుల సంక్షేమం పట్ల సంస్థకు ఉన్న నిబద్ధతను గురించి తెలిపారు సింగరేణి ఉద్యోగులు గైర్హాజరు కాకుండా సంస్థ అభివద్ధికి పాటుపడాలని సూచించారు.

దివ్యాంగులు, వయోవృద్ధులు ఓటు హక్కు వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-ములుగు



దివ్యాంగులు వయోవృద్ధులు ఓటు హక్కును తప్పక వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో పార్లమెంట్ లోక్ సభ ఎన్నికలు 2024 స్వీప్ కార్యక్రమములో భాగంగా దివ్యాంగులు, వయోవృద్ధులకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి అవగాహన కార్యక్రమము నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం అనునది ఓటు హక్కు ద్వారా మాత్రమే సాధ్యమని, ఓటు హక్కు మన ప్రాథమిక బాధ్యత మరియు విధి అని రానున్న ఎన్నికల్లో సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలి అంటే ఓటు వేయడం అత్యంత ముఖ్యమని, ప్రజల చేత ప్రజల కొరకు ఎన్నుకోబడే ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యం అంటారని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలలో మన దేశం ఒకటని, ఓటును వినియోగించుకోవడం ద్వారానే ప్రజా ప్రభుత్వంలో ప్రజలు భాగస్వాములు అవుతారని, 100శాతం పోలింగ్ జరిగినప్పుడే అది నిజమైన ప్రజాస్వామ్యంగా పేర్కొనడం జరుగుతుందని, ఓటు హక్కు వినియో గించుకోవడానికి వీలుగా పిడబ్ల్యుడి ఓటర్లు మహిళలకు పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాటు చేసినట్టు తెలిపారు. దివ్యాంగులు, 85 ఏళ్ల వయసు పైబడిన వద్ధులు, పోలింగ్ స్టేషన్ వరకు వెళ్లలేని దివ్యాంగుల కోసం ఎన్నికల కమిషన్ ఇంటి నుండే ఓటు హక్కు వినియోగించుకునే వీలు హెూం ఓటింగ్ సౌకర్యాన్ని కల్పించిందని తెలిపారు. జిల్లాలో 12డి ద్వారా దరఖాస్తు చేసుకున్న ఓటరు తప్పక ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగులు, వయోవృద్ధులు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకుని తద్వారా మిగతా ఓటర్లకు ఆదర్శంగా నిలవాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. ప్రతి పోలింగ్ సెంటర్ వద్ద వృయోవద్ధులు, వికలాంగుల కోసం తాము అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడబ్ల్యూడిఎస్ నోడల్ అధికారిని, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, స్వీప్ నోడల్ అధికారి, డి ఆర్‌డిఓ శ్రీనివాస్‌కుమార్, సీడీపీఓ మల్లీశ్వరి, స్వాతి, సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి 'దుద్దిళ్ల' పరామర్శ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

కాటారం మండలంలోని ధన్వాడ గ్రామానికి చెందిన ఆతుకూరి మల్లయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా విషయం తెలుసుకున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మృతదేహాన్ని సందర్శించి నివాళ్లర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఎంపీపీ రాణిబాయి, రామారావు, కాటారం, మహదేవపూర్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఘనంగా వార్షికోత్సవం

నవతెలంగాణ-మల్హర్‌రావు

తాడిచర్లలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం వార్షికోత్సవ వేడుకలను అంగన్‌వాడీ టీచర్లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 3 నుంచి 6ఏండ్ల చిన్నారులతో విభిన్నమైన వేషధారణ వేయించి ఆటలు, పాటలు, నత్యాలు చేయించారు. ప్రీస్కూల్ విద్యార్థులకు అభివద్ధి నివేదికలను అందించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు మానసిక ఒత్తిడికి గురికాకుండా క్రమశిక్షణతో ఉంటారని చెప్పారు. చిన్నారులు, కిషోర్ బాలికలు, గర్భిణులకు సేవలందిస్తున్నట్లుగా తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జయప్రద, విజయ, అరుణ, వెంకటనర్సమ్మ, వెంకటనారమ్మ, మనేమ్మ పాల్గొన్నారు.



టేకుమట్ల : మండలంలోని అంకుషాపుర్ గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో అంగన్వాడి టీచర్ తోట భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడి వార్షికోత్సవ దినోత్సవం, గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు, గర్భిణీలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కొప్పుల ఈశ్వర్ గెలుపునకు కృషి చేయాలి

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి

మల్హర్‌రావు : పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చెప్యాల రామారావు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని తాడిచెర్ల, నాచారం, ఆన్‌సాన్‌పల్లి గ్రామాల్లో ఇంటింటా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు.కార్యక్రమంలో మాజీ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాజొద్దీన్,ఆకుల రాజేష్,రాజేశ్వర్ రావు,ప్రసాద్ రావు, కుమ్మరి సది, గట్టయ్య, సాంబయ్య, ఓదెలు,సది,సమ్మయ్య పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్ : ప్రశ్నించే గొంతుక కోసం బీఆర్ఎస్‌కు ఓటేసి కొప్పుల ఈశ్వర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ శ్రేణులు పిలుపునిచ్చారు. మహాముత్తారం మండలంలోని పోలారం ములుగుపల్లిలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు మాట్లాడుతూ, ఎన్నికలు వస్తేనే కాంగ్రెసోళ్లకు పథకాలు గుర్తు కొస్తాయని, ఎన్నికల తర్వాత వాటి అమలును దాటవేస్తారని, అసెంబ్లీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంత వరకు ఎందుకు చేయలేదో ప్రజలు ఆలోచన చేయాలన్నారు.కార్యక్రమంలో మహాముత్తారం మాజీ జెడ్పీటీసీ మందాల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ మెండ వెంకటస్వామి, సింగిల్ విండో డైరెక్టర్లు అల్లావుద్దీన్ పాల్గొన్నారు.

ట్రైనీ కలెక్టర్ సేవలు అభినందనీయం

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి : ట్రైనీ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ సేవలు అభినందనీయమని, తన శిక్షణాకాలంలో అంకితభావంతో పని చేశారని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో ఉమా శంకర్‌ప్రసాద్ శిక్షణ ముగిసిన సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ట్రైనీ కలెక్టర్‌గా ఉమా శంకర్‌ప్రసాద్ అన్ని శాఖల అధికారులతో కలిసి మెలిసి పనిచేసి వారి నుంచి ఆయా శాఖల పనితీరును క్షుణ్ణంగా తెలుసుకున్నారని అన్నారు. భవిష్యత్తులో మంచి అధికారిగా గుర్తింపు పొందాలని ఆయన ఆకాంక్షించారు. తనకు అప్పగించిన ప్రతి బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించారని కలెక్టర్ ప్రశంసించారు. ప్రతి టాస్క్ ఎంతో అంకితభావంతో పకడ్బందీగా నిర్వహించారని తెలిపారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ తన శిక్షణ కాలంలో జిల్లా కలెక్టర్ తో పాటు, అన్ని శాఖల అధికారుల సహకారం చాలా అనుభవాలు నిచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్‌ను శాలువాలు, జ్ఞాపికలతో కలెక్టర్ భవేశ్ మిశ్రా, అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, జిల్లా అధికారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సిపిఓ శామ్యూల్, సిపిఓ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, డిఆర్డీఓ నరేష్, జిల్లా వైద్యాకారి మధుసూదన్ బిసి సంక్షేమ అధికారి శైలజ, ఎస్సి అభివద్ధి అధికారి సునీత, డిపిఆర్ఓ శ్రీనివాస్, మత్స్య శాఖ అధికారి. అవినాష్, ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్దాల కల నెరవేరింది

ఎమ్మెల్యే చొరవతో జూనియర్ కాలేజీ మంజూరు

వెంకటాపురం : మండలంలో జూనియర్ కాలేజీ లేక, విద్యార్థులు పట్టణాలకు వెళ్లి విద్యను అభ్యసించలేక దశాబ్దాలుగా ఏజెన్సీ విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కషితో మండల కేంద్రానికి ఈ నెల 18న జూనియర్ కాలేజీ మంజూరి అయినట్లు ప్రిన్సిపల్ సెక్రటరీ బి. వెంకటేశం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఏజెన్సీ విద్యార్థుల చదువు కష్టాలు తీరాయి. ఎమ్మెల్యే కషితో మండల కేంద్రానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు కావడం పట్ల పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తాగునీటి ఎద్దడిపై ప్రత్యేక చొరవ తీసుకోవాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ

కోరం లేక మండల సభ వాయిదా..

చిట్యాల : వేసవి కాలంలో నీటి ఎద్దటి లేకుండా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మండల సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఎంపీపీ దావు వినోద వీరా రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాగునీరు సమస్య రాకుండా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి గొర్రె సాగర్ ఎంపీడీవో జయశ్రీ తాసిల్దార్ మహమ్మద్ ఖాజా మహిముద్దీన్ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రయివేట్ ఆస్పత్రుల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా వైద్యాధి కారులని ఆదేశించారు.శనివారం సమీకత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గర్భస్థ లింగ నిర్ధారణ చర్యలపై జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ రామచంద్రరావు తో కలిసి జిల్లా స్థాయి కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారిపై కటిన చర్యలు తీసుకకోవాలని అన్నారు. జిల్లాలో విస్తత తనిఖీలు చేపట్టాలని లింగ నిర్ధారిత పరీక్షలు చేసే కేంద్రాలపై కేసులు నమోదు చేసి శిక్షలు పడేటట్టు చూడాలన్నారు.

గైనకాలజిస్టు, రేడియాలజిస్టులు, వైద్యాధి కారులు ద్వారా లింగ నిర్ధారిత నిషేధిత చట్టాలపై అవగాహన కలిగించేందుకు విస్తతంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మొదటి కాన్పులో ఆడపిల్లలు కలిగిన దంపతుల వివరాలను ఏఎన్ఎం ఆశ వర్కర్ల ద్వారా సేకరించాలని వారికి అవగాహన కల్పించాలని అన్నారు. స్కానింగ్ సెంటర్‌లో ఫామ్-ఎఫ్ రికార్డుల నిర్వహణ ,ఆన్లైన్ నమోదు, పరిశీలించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనుమతి లేనిదే ఆసుపత్రులలో స్కానింగ్ మిషన్లను కొనడంగాని వినియోగించడం కానీ చేయరాదని పేర్కొన్నారు. లింగ నిర్ధారిత నిషేధిత చట్టంపై అవగాహన అన్ వాంటెడ్ కిట్ వినియోగం వల్ల ఏర్పడే దుష్ప్రభావాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. చట్టం అమల్లో ఎన్జీవోల పాత్ర ముఖ్యమైనదని, వారిని



భాగస్వాములు చేసి ఆడపిల్లల సంఖ్య తగ్గటం వలన సమాజంలో జరిగే పరిణామాలను ప్రజలకు వివరించాలని కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ రామచంద్రరావు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ను ప్రారంభించాలని జిల్లాలోని ప్రైవేటు వైద్యశాలల లో లింగ నిర్ధారణ పరీక్షలు చేయకూడదని బోర్డులు ఏర్పాటు చేయాలని అనుమానాస్పద ఆసుపత్రులలో తనిఖీ నిర్వహించి వైద్యులకు లింగ నిర్ధారణ పరీక్షల చేస్తే విధించే శిక్షల పై అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, డిపిఆర్వో శ్రీనివాస్, అదనపు వైద్యానికి విశాఖ అధికారి కొమరయ్య, ప్రోగ్రాం అధికారి శ్రీదేవి, డి.ఎస్.పి సంపత్ రావు, డెమో అధికారి శ్రీదేవి,మారి ఎన్జీవో సదానందం తదితరులు పాల్గొన్నారు.

తీగలవాగు రిజర్వాయర్ ముంపు భూములపై గ్రామసభ

రెండు రోజుల్లో అభ్యంతరాలు తెలపాలి

అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని అద్వాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నతరహా ప్రాజెక్టుయిన తిగలవాగు రిజర్వాయర్ నిర్మాణం ముంపునకు గురవుతున్న 84.34ఎకరాల భూములను రెవెన్యూశాఖ అధికారులు గతంలో సర్వేలు నిర్వహించి తుది జాబితాను సైతం తయారు చేసి రెండేళ్ల క్రితం భూపాలపల్లి జిల్లా రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో అద్వాలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి భూ నిర్వాసితుల జాబితాను ప్రకటించారు, రైతులకు ఎవరికైనా అభ్యంతారాలు ఉంటే 60రోజుల్లో ఫిర్యాదు ద్వారా తెలపాలని అధికారులు ప్రకటించారు. దీంతో ఒకేసారి బాధిత రైతులు లేచి ఆందోళన చేపట్టారు. జాబితాలో భారీగా అవకతవకలు జరిగాయని మోకాపై భూములు లేనివారికి ఉన్నట్టుగా ఉన్నవారికి తక్కువగా భూములు వచ్చాయని అభ్యంతారాలు తెలిపి ఇటీవల 22 రైతులు రిసర్వే నిర్వహించి తమకు న్యాయం చేసి అనర్హులను తొలగించాలని విన్నవించడంతో భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు రిసర్వే ప్రారంభించారు. దరఖాస్తులు చేసుకున్న రైతుల భూములను మోకాపై వెళ్లి సర్వేలు నిర్వహించారు.



అడ్వాలపల్లిలో గ్రామసభ...

శనివారం మండలంలోని అడ్వాలపల్లి పంచాయతీ కార్యాలయం ఆవరణలో మండల తహశీల్దార్ రవి కుమార్ అధ్యక్షతన భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి తీగల వాగు ముంపునకు గురైతున్న బాధిత 71మంది రైతులకు నోటీస్‌లు జారీ చేశారు. రైతులకు ఎవరికైనా ఎలాంటి అభ్యంతరాలు ఉంటే రెండు రోజుల్లో సోమవారం నాటికి తహశీల్దార్ కార్యాలయం, ఆర్డీఓ కార్యాలయంలో దరఖాస్తుల ద్వారా తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్యాం సుందర్, ఎంపిఓ విక్రమ్,ఆర్ఐ పాల్గొన్నారు.

మాదిగల అణచివేతకు రేవంత్‌రెడ్డి కుట్ర

ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు సామ్యేల్ మాదిగ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

షెడ్యూల్ కులాల్లో ఎబీసీడీ వర్గీకరణకు చట్టబద్ధత కాకుండా 30ఏండ్లుగా అడ్డుకున్నది, అడ్డుకుంటున్నది రాజకీయ రిజర్వేషన్ల దోపిడీకి పాల్పడ్డది పాల్పడుతున్నది కాకా గడ్డం వెంకటస్వామి కుటుంబమేనని, ఏపార్టీ అధికారంలో ఉంటే ఆపార్టీలో చేరిపోయి మాదిగలకు, ఉపకులాలకు అవకాశాలు అందకుండా డబ్బు బలంతో రాజకీయాలను శాసిస్తున్నారని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు సామ్యేల్ మాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించగా సామ్యేల్ పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం అంటూ జపం చేస్తూ, ప్రగల్భాలు పలుకుతున్న సీఎం రేవంత్‌రెడ్డి సైతం దళితుల్లో సామాజిక న్యాయానికి విరుద్ధంగా వెంకటస్వామి కుటుంబానికి తోడై మాదిగ జాతికి ద్రోహం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక ఉద్యమ నేత మందకష్ణ మాదిగ పిలుపు మేరకు బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరారు. ఈ



సమావేశంలో మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్, అధ్యక్షుడు మంథని చందుమాదిగ, జిల్లా అధికార ప్రతినిధి పొట్ల రమేష్ మాదిగ, మండల అధికార ప్రతినిధి మంథని రవితేజ, చింతకుంట్ల సదానంద, బెల్లంపల్లి ప్రవీణ్, కొలుగోరి శ్రీకాంత్, కొయ్యల సమ్మయ్య, లింగాల సాగర్ తదితరులు పాల్గొన్నారు.